

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు

## నేడు కర్నూలుకు చంద్రబాబు

పుచ్చకాయలకొండలో లబ్దిదారులకు పింఛన్ల పంపిణీ

5

## కీలక కేసుల దర్యాప్తుపై సీఎం చంద్రబాబు ఆరా

దర్యాప్తు, విచారణ సంస్థలతో చంద్రబాబు భేటీ

5



## మీరు రావాలి

ఇంద్రకీలాద్రిపై కొలువైఉన్న శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి, శ్రీశైలం భ్రమరాంబికా దేవి దేవస్థానాల్లో ఈనెల 3నుంచి ప్రారంభంకానున్న దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాలకు హాజరుకావాలంటూ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు, ఐటీ మంత్రి నారా లోకేష్‌ను దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి గౌరవప్రదంగా ఆహ్వానించారు. మంత్రి ఆనం సహా రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ శ్రీరామ్ సత్యనారాయణ, రెండు దేవస్థానాల ఆలయ అధికారులు, వేదపండితులు సచివాలయంలో సోమ వారం ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి, ఐటీ మంత్రికి వేద పండితులు ఆశీర్వచనాలు అందించి అమ్మవారి ప్రసాదాలు అందించారు. మంత్రి ఆనం శరన్నవ రాత్రి ఉత్సవ ఆహ్వాన పత్రికలు అందించి గౌరవప్రద సత్కారం అందించారు.



# సంపూర్ణం చేయండి



- ప్రభుత్వ పరిహారం పంపిణీపై సీఎం ఆదేశం
- సచివాలయంలో అధికారులతో సమీక్ష
- రూ.588 కోట్లు జమ చేశామన్న అధికార్లు
- 3శాతం కేసుల్లో సాంకేతిక సమస్యలున్నాయి
- పరిష్కరించి పరిహారం అందచేయాలన్న సీఎం

అమరావతి (చైతన్య రథం): వరద ప్రభావిత ప్రాంతాల బాధితులకు ప్రభుత్వ సాయం నూరుశాతం అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలకు నష్టపోయిన ప్రజలకు అందిన పరిహారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు అందిన సాయం, లబ్ధిదారుల సమస్యలు, ఫిర్యాదులపై అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అందించాల్సిన రూ.602 కోట్ల పరిహారం పంపిణీకిగాను రూ.588.59 కోట్లు లబ్ధిదారుల అకౌంట్లలో జమ చేశామని అధికారులు వివరించారు. ఇందులో రైతులకు పంట నష్టపరిహారం కింద రూ.301 కోట్లు పరిహారం అందించగా... మిగిలిన మొత్తం ఇళ్లు, షాపులు మునిగి ఆస్తులు నష్టపోయిన వారికి అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం బాధితుల అకౌంట్లకు నగదు డీబీటీ పద్ధతిలో అందించగా..... అందులో 97 శాతం లబ్ధిదారుల అకౌంట్లకు పరిహారం జమ అయ్యిందని వివరించారు. అయితే 22,185 మంది లబ్ధిదారులకు సంబంధించి బ్యాంక్ అకౌంట్ల లోపాలు, సాంకేతిక సమస్యల కారణంగా నగదు జమవ్వలేదన్నారు. బ్యాంక్ అంకౌంట్‌తో ఆధార్ అనుసంధానం అవ్వకపోవడం, ఆధార్ అకౌంట్ మ్యాచ్ కాకపోవడం, అకౌంట్ యాక్టివ్‌గా లేకపోవడం, అకౌంట్ క్లోజ్ అవ్వడం, అకౌంట్ తప్పుగా నమోదవ్వడం, ఇతర వివరాలు సరిగా లేకపోవడంతో పరిహారం సొమ్ము లబ్ధిదారుల అకౌంట్లలో జమకాలేదని అధికారులు వివరించారు. ఈ నేపథ్యంలో లబ్ధిదారులు బ్యాంక్‌కు వెళ్లి కెవైసీ పూర్తి చేసుకోవాలని కోరామని...రెండు మూడు రోజుల్లో ఆ ప్రక్రియ పూర్తవుతుందని అధికారులు వివరించారు. బ్యాంకు అకౌంట్లకు మరోసారి డబ్బులు బదిలీ చేశామని.. ఈ రోజు సాకేంతిక సమస్య పరిష్కరించుకున్న వారి అకౌంట్లలో డబ్బులు జమయ్యాయని వివరించారు. సాంకేతిక సమస్యలు పరిష్కరించి ప్రతి ఒక్కరికీ పరిహారం అందజేయాలని... ఏ ఒక్కరూ అసంతృప్తితో ఉండడానికి వీల్లేదని అధికారులకు సీఎం సూచించారు. అర్హులైవరికీ సాయం అందకుండా ఉండే అవకాశం ఉండకూడదని స్పష్టం చేశారు. ఇప్పటికీ కొంతమంది పరిహారం కోసం దరఖాస్తు చేసుకుంటున్నారని... వాటిని పరిశీలించి అర్హతవుంటే ప్రభుత్వనుండి సాయం అందజేస్తున్నామని అధికారులు తెలిపారు. అర్హులుగా ఎంపికై ఎవరికైతే డబ్బులు వారి అకౌంట్లలో పడలేదో..... వారు సచివాలయ సిబ్బంది ద్వారా సమస్య పరిష్కరించుకోవాలని ప్రజలను కోరుతున్నామని అధికారులు తెలిపారు. వచ్చే శుక్రవారానికి అన్ని సాంకేతిక సమస్యలు పరిష్కరించి పూర్తిస్థాయిలో పరిహారం పంపిణీ పూర్తి చెయ్యాలని సీఎం ఆదేశించారు. వాహనాలకు బీమా చెల్లింపు, రుణాల రీషెడ్యూల్, అర్బన్ కంపెనీ ద్వారా ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్ వంటి అంశాలపై అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. సమీక్షలో మంత్రులు నారాయణ, అనగాని సత్యప్రసాద్, పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లో ప్రమాణాలు మెరుగుపర్చాలి



- టీచర్ల బోధనా సామర్థ్యం పెంపుపై దృష్టిసారించాలి
- సాల్ట్ ప్రాజెక్ట్ ద్వారా సమగ్ర శిక్షణ ఇప్పించాలి
- స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీల ఫీడ్‌బ్యాక్‌కు ప్రత్యేక యాప్
- రూ. వేల కోట్లు ఖర్చు చేస్తున్నా హాజరు శాతం తక్కువెందుకు?
- పెరిగేలా చర్యలు తీసుకోవాలి
- పాఠశాల విద్య ఉన్నతాధికారులతో సమీక్షలో మంత్రి నారా లోకేష్

2

## 37వ రోజు మంత్రి నారా లోకేష్ "ప్రజాదర్బార్"కు విన్నపాల వెల్లువ



- ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని మంత్రి భరోసా
- దివ్యాంగ బాలుడుకి అప్పటికప్పుడే వీల్ చైర్ అందించిన మంత్రి

4

## మ్యారేజ్ బ్రోకర్ అవతారమెత్తి ఉపాధ్యాయుడి మోసాలు

- తన కుమార్తెకూ అన్యాయం చేశారని నెల్లూరు మహిళ గోడు
- మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి పేరుతో నకిలీ డాక్టర్ల చెలగాటం
- చొక్కా విప్పించి దళితుడిని అవమానించిన పోలీసులు
- వైసీపీకి దాసోహమై తప్పుడు కేసులు పెడుతున్న ఎస్ఐ
- టీడీపీ కేంద్ర కార్యాలయానికి వెల్లువెత్తిన ఫిర్యాదులు

8



## మంగళగిరి నుంచి స్కిల్ సెన్సస్‌కు శ్రీకారం!

- పైలట్ ప్రాజెక్టుగా అమలుకు యంత్రాంగం సర్వసన్నద్ధం

6

## 15 నుండి పూర్తి స్థాయిలో ఇసుక

రీచ్‌లు ప్రారంభిస్తాం: మంత్రి కొల్లు

7

## తోబుట్టువులా ఆదరించారు

- రాజమండ్రి ప్రజలను ఎన్నటికీ మరువలేను
- ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ బ్లడ్‌బ్యాంక్ ప్రారంభిస్తూ నారా భువనేశ్వరి భావోద్వేగం



- వివరాలు 2 లో..

చైతన్యరథం

# ప్రభుత్వ బడుల్లో ప్రమాణాలు మెరుగుపర్చాలి

- టీచర్ల బోధనా సామర్థ్యం పెంపుపై దృష్టిసారించాలి
- సాల్ట్ ప్రాజెక్ట్ ద్వారా సమగ్ర శిక్షణ ఇప్పించాలి
- స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీల ఫీడ్‌బ్యాక్‌కు ప్రత్యేక యాప్
- రూ. వేల కోట్లు ఖర్చు చేస్తున్నా హాజరు శాతం తక్కువెందుకు?
- పెరిగేలా చర్యలు తీసుకోవాలి
- పాఠశాల విద్య ఉన్నతాధికారులతో సమీక్షలో మంత్రి నారా లోకేష్



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాల మెరుగుదలకు ప్రధానోపాధ్యాయులు, సెకండరీ గ్రేడ్ టీచర్లకు సాల్ట్ ప్రాజెక్టు ద్వారా సమగ్ర శిక్షణ ఇచ్చి కెపాసిటీ బిల్డింగ్ ( బోధనా సామర్థ్యం పెంపు) చేయాలని అధికారులను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. పాఠశాల విద్య, సమగ్ర శిక్ష ఉన్నతాధికారులతో ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేష్ సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... అక్టోబర్ నెలాఖరులోగా స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ (ఎస్ఎంసీ)లకు శిక్షణ పూర్తిచేయాలని సూచించారు. పాఠశాలల్లో సౌకర్యాలు, ఫలితాల మెరుగుదలలో ఎస్ఎంసీ సభ్యులకు మరింత అర్థవంతమైన భాగస్వామ్యం కల్పించాలన్నారు. స్కూళ్ల నిర్వహణపై ఫీడ్ బ్యాక్ కోసం రూపొందించిన యాప్‌లో ఎస్ఎంసీ సభ్యులు చేయాల్సిన పనులను ప్రధానోపాధ్యాయులు చేయవద్దని చెప్పారు. ఎస్ఎంసీ సభ్యుల అభిప్రాయ సేకరణకు ప్రత్యేకమైన యాప్ డిజైన్ చేయాల్సిందిగా మంత్రి సూచించారు. ప్రతిస్కూలుకు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్‌ను వెంటనే సమకూర్చాలని ఆదేశించారు. విద్యాకానుకకు సంబంధించి బాలబాలికలకు ఒకేరకమైన ప్యాటర్న్ ఉండేలా చూడాలని అన్నారు. విద్యార్థులకు అందజేసే పాఠ్యపుస్తకాల్లో ఎట్టి పరిస్థితుల్లో రాజకీయపరమైన రంగులు, కంటెంట్ ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల కోసం రూ. వేల కోట్లు ఖర్చుచేస్తున్నా హాజరు శాతం కేవలం 70 మాత్రమే ఉండటానికి గల కారణాలను అన్వేషించాలని, హాజరు శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు ఇస్తున్న బ్యాగులు, షూస్, డిక్షనరీల నాణ్యతపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, డైరక్టర్ విజయరామరాజు, ఇంటర్మీడియట్ విద్య డైరక్టర్ కృతికా శుక్లా, సమగ్రశిక్ష అభియాన్ స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# తోబుట్టువులా ఆదరించారు

- రాజమండ్రి ప్రజలను ఎన్నటికీ మరువలేను
- ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ బ్లడ్‌బ్యాంక్ ప్రారంభిస్తూ నారా భువనేశ్వరి భావోద్వేగం



రాజమండ్రి (చైతన్యరథం): ప్రజలకు ఉపయోగపడే విధంగా ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతాయని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి స్పష్టం చేసారు. 1997లో ప్రారంభించిన ట్రస్ట్.. విద్య, వైద్యం, తాగునీటి సౌకర్యం, వంటి కార్యక్రమాలను కొనసాగిస్తోందని ఆమె తెలిపారు. సేవే లక్ష్యంగా ప్రజలకు సహాయం చెయ్యడానికి ఎన్టీఆర్ ట్రస్ట్ ఎప్పుడూ ముందుటుం దన్నారు. రాజమండ్రిలోని ప్రకాష్ నగర్‌లో గోరంట్ల శాంతారావు (జీఎస్సార్) మెమోరియల్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో "ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంక్" ను సోమవారం ఉదయం ఆమె ప్రారంభించారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ సీఈవో రాజేంద్రకుమార్, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, జీఎస్సార్ మెమోరియల్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ వెంకట లక్ష్మి, ఎండీ డాక్టర్ గోరంట్ల రవిరామ్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశం లో భువనేశ్వరి మాట్లాడుతూ చంద్రబాబు 53రోజులు జైల్లో ఉన్నప్పుడు రాజమండ్రి ప్రజలు తనను తోబుట్టువులా ఆదరించి, తమ కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చారన్నారు. అప్పట్లో ఎంతో బాధలో ఉన్నప్పటికీ ప్రజలు చూపిస్తున్న ఆదరణ,ఇస్తున్న భరోసాతో ధైర్యం తెచ్చుకున్నానన్నారు. మాకు ఆశ్రయం ఇచ్చి అండగా నిల్చి, నన్ను ముందుకు నడిపించిన రాజ మండ్రి ప్రజలు నా కుటుంబసభ్యులు.వారిని ఎన్నటికీ మరువలేనన్నారు. రాజమండ్రి ప్రజలు, దాతలు గురించి ఎంత చెప్పినా తక్కువేనని, వారందరికీ పాదాభివందనాలు అని ఆమె పేర్కొన్నారు.బ్లడ్ బ్యాంక్ ఎక్కడ పెట్టాలనే ప్రశ్న వచ్చినప్పుడు రాజమండ్రిలో తప్పకుండా పెట్టాలని, వెంటనే ప్రారంభించి రుణం తీర్చుకోవాలని అనుకున్నాను. డాక్టర్ గోరంట్ల రవిరామ్ కిరణ్ ముందు కొచ్చి సహకరించారు. ఆయన తల్లి వెంకటలక్ష్మి, ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి సహకా రం వల్లనే ఇది సాధ్యపడిందని భువనేశ్వరి స్పష్టం చేసారు.

### మరెన్నో కార్యక్రమాలు..

ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్, విశాఖపట్నం, తిరుపతిలో బ్లడ్ బ్యాంకులు ఉన్నాయని భువనేశ్వరి చెబుతూ 4వ ది రాజమండ్రిలో ప్రారంభించామన్నారు. దాతల నుంచి 4 లక్షల 8 వేల యూనిట్లు రక్తం సేకరించి, అవసరమైన వారికి ఉచితంగా సరఫరా చేస్తున్నామన్నారు. బాలికల విద్య కోసం గండిపేటలో జూనియర్ కళాశాల ప్రారంభించామని, 2 కోట్ల రూపాయల మేర స్కాలర్‌షిప్‌లు అందించామని ఆమె తెలిపారు. ట్రస్ట్ ప్రారంభించిన ఈ 27ఏళ్ళ ప్రస్థానంలో సహకరించిన దాతలకు, వాలంటీర్లకు, సిబ్బందికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ట్రస్ట్ పక్షాన ఆరోగ్య సంరక్షణకు సంజీవిని, మొబైల్ క్లినిక్స్ ప్రారంభించామన్నారు. కుప్పం, సాలూరు, వంటి చోట్ల క్లినిక్ లు ఉన్నాయని, ఆమె తెలిపారు. ఎన్‌టీఆర్ ట్రస్ట్ ద్వారా 13,542 హెల్త్ క్యాంపులు నిర్వహించి 20 లక్షల మందికి వైద్య సేవలు అందించామన్నారు. 21కోట్ల 60లక్షల రూపాయల మందులు ఉచితంగా అందించినట్లు భువనేశ్వరి తెలిపారు. ఎన్టీఆర్ సుజల ద్వారా క్లస్టర్ ప్లాంట్లు నిర్మించామన్నారు. గోదావరి వరదల్లో చిక్కుకున్న వారిని ఆదుకున్నామని, ఇవన్నీ తమ వాలంటీర్ల వల్లనే సాధ్యపడ్డాయని ఆమె తెలిపారు. భవిష్యత్తులో ఎన్టీఆర్ ట్రస్ట్ మరెన్నో కార్యక్రమాలు ప్రజల కోసం చేస్తుందని భువనేశ్వరి తెలిపారు.

### ఏ పార్టీ చేయని విధంగా: ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి

రూరల్ ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ ఎన్టీఆర్ కుమార్తె భువనేశ్వరి మేనేజింగ్ ట్రస్టీగా ఉన్న ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ అందిస్తున్న కార్యక్రమాలు అద్వితీయమన్నారు. వేల కోట్ల రూపాయల నిధులున్న పార్టీలేవీ చేయని విధంగా తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. బసవతారకం కేన్సర్ హాస్పిటల్ ద్వారా లక్షలాది మందికి వైద్యం అందిస్తుండగా, ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా విద్య, వైద్యం,తాగునీటి సౌకర్యం వంటి కార్యక్రమాలు చేస్తున్నారని ఆయన ఆనందం వ్యక్తం చేసారు. తమబోటి వాళ్ళం ఏవో చిన్న చిన్న కార్యక్రమాలు మాత్రమే చేయగలమని, ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు నలుమూలలా వ్యాపించాయని అయన అన్నారు. డాక్టర్ రవిరామ్ కిరణ్ మాట్లాడుతూ, అవసరమైన సమయంలో రక్తం అందక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. అందుకే ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఇక్కడ బ్లడ్ బ్యాంకు నెలకొల్పాలని భావించి,అడిగిందే తడవుగా ఇక్కడ ఏర్పాటుచేసినందుకు భువనేశ్వరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా తలసీమియా వ్యాధిగ్రస్తులైన ఇద్దరు చిన్నారులకు భువనేశ్వరి చేతుల మీదుగా పౌష్టికాహారం అందించారు. తలసీమియా వ్యాధిగ్రస్తులకు ఉచితంగా రక్తం అందిస్తామని ట్రస్ట్ సీఈవో రాజేంద్రకుమార్ చెప్పారు. దాతలు కూడా సహకరించాలని కోరారు. ఎన్టీఆర్ ట్రస్ట్ కార్యక్రమాలను ఆయన వివరించారు. అనంతరం ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంక్ అంబులెన్స్‌ను నారా భువనేశ్వరి జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిఎస్ఎల్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ గన్ని భాస్కరరావు, ఐఎంఏ అధ్యక్షుడు డా గురుప్రసాద్, డాక్టర్ అగస్త్యరాజు శ్రీనివాసరాజు, పలువురు వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.





చైతన్యరథం

# సీఎంఆర్ఎఫ్‌కు యూబీఐ విరాళం రూ.5.9 కోట్లు

## ముఖ్యమంత్రికి చెక్కు అందించిన సీఈవో

## వరద బాధితులకు దాతల భారీ విరాళాలు

అమరావతి (చైతన్య రథం): వరద బాధితులకు తమవంతు సహాయం అందించడానికి దాతలు ముందుకొస్తున్నారు. సచివాలయంలో సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబుని కలిసి సీఎం సహాయ నిధికి విరాళాలకు సంబంధించిన చెక్కులను అందజేశారు. దాతలను సీఎం చంద్రబాబు అభినందించారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తరపున సంస్థ సీఈఓ మరియు ఎండీ మనిమెఖలై రూ.5.9 కోట్ల విరాళాన్ని సీఎం చంద్రబాబుకు చెక్కు రూపంలో అందించారు. అలాగే, సిద్ధార్థ అకాడమీ ఆఫ్ జనరల్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ రూ.కోటి వెయ్యి నూటపదహార్లు, ఆర్జా స్టీల్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ శ్రీధర్ కృష్ణమూర్తి రూ.కోటి, ఆర్ ఆదికేశవులు నాయుడు రూ.10 లక్షలు, అసోసియేషన్ ఆఫ్ ఎంటర్ ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా రూ.10 లక్షలు, శ్రీ విజయ ఎడ్యుకేషనల్ సొసైటీ రూ.10 లక్షలు, ఎం. అప్పారావు రూ.10 లక్షలు, చిన్మయ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ రూ.10 లక్షలు, తెలుగు విజ్ఞాన సమితి రూ.5 లక్షలు, జీఆర్‌సీ సుభిక్ష ప్రాజెక్ట్స్ రూ.5 లక్షలు, జయసి పాలీమర్స్ రూ.5 లక్షలు, ఓఎన్జీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తరపున ఆర్వీ బెనర్జీ రూ.4లక్షల 62 వేలు, గోనుగుంట్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ ఆఫ్ డెఫ్ రూ.2 లక్షల 46 వేల 116, దర్శి ప్రభావతి రూ.2 లక్షలు, జంపాల భావనారాయణ, శారద రూ.లక్ష, నరిశెట్టి సత్యప్రసాద్ రూ.లక్ష, ఎం శివకుమార్ రూ.లక్ష, సీహెచ్ వెంకటసుబ్బారావు రూ.లక్షా వెయ్యినూటపదహార్లు, గవి సిద్దేశ్వరా స్టీల్స్ ఇండియా లిమిటెడ్ రూ.లక్షా వెయ్యినూటపదహార్లు, హెడ్మాస్టర్ రూ.లక్ష, భాగ్యారం ఎడ్యుకేషనల్ సొసైటీ రూ.61 వేలు, స్టార్క్ కంటైనర్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.50వేలు, కొవ్వూరి పార్వతి రూ.50 వేలు, కె గాయత్రి రూ.50 వేలు, వై సునీల్‌కుమార్ రూ.25 వేలు, లిటిల్ ఏంజిల్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ రూ.25 వేలు, వాణి ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ రూ.20 వేలు విరాళాలను చెక్కుల రూపంలో అందించారు. అతుల్య ఎడ్యుకేషనల్ సొసైటీ రూ.23,500, ఎన్.హనుమంతరావు రూ.15 వేలు, పాతూరి కేతన్‌చౌదరి రూ.10 వేలు, ఎస్‌కె మీర్జాన్ బాషా రూ.వెయ్యి రూపాయల విరాళాలను ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందించారు.



వరద బాధితుల సహాయార్థం రూ.5.9 కోట్ల చెక్కును సీఎం చంద్రబాబుకు అందిస్తున్న యుబీఐ సీఈఓ మణిమేఖలై, బ్యాంకు ఉన్నతాధికారులు



సీఎంఆర్ఎఫ్‌కు రూ.కోటి చెక్కును అందిస్తోన్న సిద్ధార్థ అకాడమీ ఆఫ్ జనరల్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ సి.నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ ఎం.రాజయ్య, కార్యదర్శి పి.లక్ష్మణరావులు.



సీఎం సహాయ నిధి కోసం రూ.కోటి చెక్కును చంద్రబాబుకు అందిస్తున్న ఆర్జాస్ స్టీల్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ శ్రీధర్ కృష్ణమూర్తి. చిత్రంలో బ్యాడ్మింటన్ క్రీడాకారుడు పుల్లెల గోపీచంద్.



చంద్రబాబుకు రూ.25 లక్షల చెక్కు అందిస్తున్న బెంగుళూరు తెలుగు విజ్ఞాన సమితి ప్రతినిధులు ఎ రాధాకృష్ణరాజు, ఆర్ ఆదికేశవులునాయుడు.



వరద బాధితుల సహాయార్థం లక్ష రూపాయల చెక్కు 16 గ్రాముల బంగారు బ్రాస్‌లెట్‌ను సీఎం సహాయ నిధికి అందిస్తోన్న జంపాల భావనారాయణ, శారద



సీఎం సహాయ నిధికి విరాళంగా రూ.10 లక్షల చెక్కు అందిస్తున్న ముక్కామల అప్పారావు



కిడ్డీ బ్యాంకులో దాచుకున్న రూ.10వేలను సీఎంఆర్ఎఫ్‌కు విరాళంగా అందిస్తున్న తూర్పు జిల్లా అచ్చెన్నపాలెంకు చెందిన పాతూరి కేతన్ చౌదరి.



సీఎంఆర్ఎఫ్‌కు రూ. 10 లక్షల చెక్కు అందిస్తున్న చిత్తూరు శ్రీ విజయ ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వాహకులు తేజామూర్తి, శైలజ. చిత్రంలో పూతలపట్టు ఎమ్మెల్యే కె మురళీమోహన్.



సీఎంఆర్ఎఫ్‌కు రూ. 4.62 లక్షల చెక్కు అందిస్తోన్న ఓఎన్జీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు.



సీఎంఆర్ఎఫ్‌కు రూ.2.46 లక్షల చెక్కును చంద్రబాబుకు అందిస్తున్న ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ ఆఫ్ డెఫ్ ప్రతినిధులు.

## కీలక కేసుల దర్యాప్తుపై
# సీఎం చంద్రబాబు ఆరా

### దర్యాప్తు, విచారణ సంస్థలతో చంద్రబాబు భేటీ



అమరావతి(చైతన్య రథం): రాష్ట్రంలోని దర్యాప్తు, విచారణ సంస్థలతో సచివాలయంలో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. ఎన్డీయే సర్కారు ఏర్పాటైన తరువాత నమోదైన పలు కీలక కేసుల విచారణ, వాటి నిగ్గుతేల్చేందుకు సాగుతోన్న దర్యాప్తు అంశాలను సమగ్రంగా అధికారులనుంచి తెలుసుకున్నట్టు సమాచారం. కీలకమైన కేసులపై విస్తృతమైన సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి.. ఫైబర్‌నెట్, మదనపల్లిలో ఫైళ్ల దగ్ధం, ఇసుక దోపిడీకి సంబంధించిన కేసులపై ఆరా తీసినట్టు తెలుస్తోంది. మదనపల్లె ఫైల్స్ దగ్ధం కేసును సీఐడీ విచారిస్తోంది. దీనికి సంబంధించి రాష్ట్రంలో చేపట్టిన చర్యలతోపాటు కేసుపురోగతిని చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గతంలో జరిగిన ఇసుక దోపిడీపైనా విచారణలు సాగుతున్నాయి. వీటిపైనా సీఎం వాకబుచేశారు. మద్యం కుంభకోణంపైనా సంబంధిత అధికారులను చంద్రబాబు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ భేటీలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్, డీజీపీ ద్వారకా తిరుమల రావు, హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్, విజిలెన్స్ డీజీ, సీఐడీ చీఫ్ హాజరయ్యారు.

## సీడాప్ ద్వారా పరిశ్రమలకు నైపుణ్య యువత

- ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం
- సంస్థ చైర్మన్ గునపాటి దీపక్‌రెడ్డి



విజయవాడ(చైతన్యరథం): పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యం కలిగిన యువతను అందించేలా సీడాప్ ద్వారా కృషిచేస్తామని ఏపీ ఉపాధి కల్పన, వ్యవస్థాపన అభివృద్ధి సంస్థ (సీడాప్) నూతన చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన గునపాటి దీపక్‌రెడ్డి తెలిపారు. విజయవాడ బస్టాండ్‌లోని ఎన్టీఆర్ పరిపాలనా భవనం రెండో బ్లాక్‌లో ఉన్న ఏపీ ఉపాధి కల్పన, వ్యవస్థాపన అభివృద్ధి సంస్థ కార్యాలయంలో సోమవారం చైర్మన్‌గా ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కొత్తగా ఎంపిక చేసిన 20 మంది చైర్మన్లతో ముఖ్యమంత్రి మాట్లాడి లక్ష్యాలను నిర్దేశించినట్టు చెప్పారు. ఆ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తామని వివరించారు. రాబోయే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా సీడాప్ సంస్థ ద్వారా పరిశ్రమలకు కావాల్సిన శిక్షణను యువతకు ఇచ్చి ఉపాధి కల్పిస్తామన్నారు. ఉపాధి కల్పనలో కేంద్ర ప్రభుత్వంతో లింక్ అప్ అయిన పథకాలు అనేకం ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకుంటామన్నారు. ఏపీ సీడాప్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అనేక సెంటర్ల ద్వారా యువతకు శిక్షణ అందిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. పరిశ్రమలకు అవసరమైన మ్యాన్ పవర్ అందించేందుకు సెక్టార్ల వారీగా వారితో చర్చిస్తామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపడుతున్న పథకాలకు ఎటువంటి నిధుల కొరత లేకుండా కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అప్పగించిన బాధ్యతలను నెరవేర్చేలా శక్తి వంచన లేకుండా పనిచేస్తానని చెప్పారు. తొలుత ఆయనకు కార్యాలయ సిబ్బంది సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బి.టి.నాయుడు, సీడ్ యాప్ సీఈవో ఎం.కె.వి.శ్రీనివాసులు సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు కర్నూలుకు చంద్రబాబు

### పుచ్చకాయలకొండలో లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ

అమరావతి (చైతన్య రథం): ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తూనే పెంచిన పింఛన్లపై తొలి సంతకం చేసిన చంద్రబాబు.. ప్రతినెలా రాష్ట్రంలో ఏదోకచోట పింఛనును లబ్దిదారులకు స్వహస్తాలతో అందిస్తుండటం తెలిసిందే. నేడు రాష్ట్రంలో లక్షలాది లబ్దిదారులకు పింఛన్లు విడుదల చేయనుంది ఎన్డీయే ప్రభుత్వం. అందులో భాగంగా మంగళవారం కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం పుచ్చకాయలకొండలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటించనున్నారు. లబ్దిదారుల ఇంటికి స్వయంగా వెళ్తున్న ముఖ్యమంత్రి.. ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఇళ్లవద్దే పింఛన్లు అందించనున్నారు.

ఇదిలావుంటే, ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో జిల్లా ఎస్పీ జి బిందుమాధవ్ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. 800మంది పోలీసులతో భారీ బందోబస్తు నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో బందోబస్తు విధుల్లోవున్న పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సూచనలిచ్చారు. పత్తికొండ పట్టణంలోని గోపాల్ ప్లాజా ఫంక్షన్ హాల్‌లో బందోబస్తు నిమిత్తం విచ్చేసిన పోలీసులకు జిల్లా ఎస్పీ జి బిందుమాధవ్ దిశానిర్దేశం చేశారు. సీఎం పర్యటించే ప్రాంతాలలో, కాన్వాయ్, హెలిపాడ్, సమావేశ ప్రాంగణం తదితర ప్రాంతాలలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు. ఐదుగురు డిఎస్పీలు, 38మంది సీఐలు, 40 మంది ఎస్సైలు, 160మంది ఎఎస్సైలు / హెడ్ కానిస్టేబుళ్లు, 213మంది కానిస్టేబుళ్ళు, 24 మంది మహిళా పోలీసులు, 106మంది హోంగార్డులు, 3 సెక్షన్ల ఏఆర్ సిబ్బంది, 5 స్పెషల్ పార్టీ బృందాలను బందోబస్తు విధులకు ఎస్పీ బిందుమాధవ్ కేటాయించారు.

## వాషింగ్టన్, డల్లాస్‌లో
# స్పీకర్ అయ్యన్న, మంత్రి కొండపల్లి పర్యటన

- తెలుగు సాంస్కృతిక సంఘం వార్షికోత్సవాలకు హాజరు
- స్పీకర్ అయ్యన్నపాత్రుడికి లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ పురస్కారం



అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అమెరికా పర్యటన విజయవంతంగా కొనసాగుతుంది. నిన్నటివరకు వాషింగ్టన్ డీసీలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన సాయంత్రం డల్లాస్‌కు చేరుకోగా ప్రవాసాంధ్రులు (తెలుగు సంఘాల ప్రతినిధులు) ఘన స్వాగతం పలికారు. ముందుగా గ్రేటర్ వాషింగ్టన్ తెలుగు సాంస్కృతిక సంఘం 50వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ముఖ్యఅతిథులుగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. అయ్యన్న పాత్రుడు, పద్మావతి దంపతులను ఘనంగా సన్మానించారు. అయ్యన్నపాత్రుడిని లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ పురస్కారంతో సత్కరించారు. ఈ వేదికపై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లా డుతూ అయ్యన్నపాత్రుడు ఉత్తరాంధ్ర అభివృద్ధిలో తనదైన పాత్రను పోషించారని కొనియా డారు. అనంతరం వాషింగ్టన్ పర్యటన ముగించుకుని డల్లాస్ చేరుకున్న మంత్రి శ్రీనివాస్, ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్‌కు తెలుగు సంఘాలు, ఎన్నారై టీడీపీ ముఖ్య నాయకు లు కోమటి జయరాం నేతృత్వంలో విమానాశ్రయంలో ఘనస్వాగతం పలికారు. మంత్రి వాషింగ్టన్, డల్లాస్, అట్లాంటా పర్యటనలకు కోమటి జయరాం మార్గదర్శనం చేస్తూ విజ యవంతం అయ్యే విధంగా కృషి చేస్తున్నారు.



# చంద్రబాబు పాలనలో పారిశ్రామిక రంగానికి పునరుజ్జీవం

- పరిశ్రమల స్థాపనను ప్రోత్సహించేందుకు కీలక నిర్ణయాలు
- స్పీడ్ అఫ్ డూయింగ్ బిజినెస్‌కు అనుగుణంగా చర్యలు
- రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులతో ఇంధన పాలసీ సిద్ధం
- గత ఐదేళ్లలో అన్ని రంగాలను జగన్‌రెడ్డి భ్రష్టుపట్టించారు
- టీడీపీ ఎమ్మెల్సీ బి.టి.నాయుడు





మంగళగిరి(చైతన్యరథం): చంద్రబాబు పాలనలో పారిశ్రామిక రంగం పునరుజ్జీవం పోసుకుందని టీడీపీ ఎమ్మెల్సీ బి.టి.నాయుడు అన్నారు. సోమవారం మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ పాలనలో అన్ని రంగాలను జగన్‌రెడ్డి భ్రష్టుపట్టించారని మండిపడ్డారు. ఆయన వైఖరితో పరిశ్రమలు రాష్ట్రం నుంచి వెళ్లిపోయాయి.. యువత కూడా ఉద్యోగాలు లేక అనేక ఇబ్బందులు పడ్డారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన మొదటిరోజు నుంచే పారిశ్రామిక రంగానికి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈజ్ అఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ అఫ్ డూయింగ్ బిజినెస్‌కు అనుగుణం పరుగులు పెట్టిస్తున్నారు. చంద్రబాబు సీఎం అయిన వెంటనే జాతీయ, అంతర్జాతీయ సంస్థలు పెట్టుబడి పెట్టేందుకు క్యూ కట్టాయి. దాదాపు రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులతో 7.75 లక్షల ఉద్యోగాలు లక్ష్యంగా ఇంధన పాలసీ సిద్ధం చేశారు. ఈ ఐదేళ్ల పాలనలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతోనే చంద్రబాబు, నారా లోకేష్ ఆలోచన చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా విజయ వాడ, తిరుపతి, విశాఖపట్నం మూడు చోట్ల దాదాపు రూ.172 కోట్ల పెట్టుబడులు పెట్టేందు కు లులూ సంస్థ సిద్ధం అయింది. ఇంకా చాలా సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఐదేళ్లలో జగన్ జే ట్యాక్స్ వసూళ్లే లక్ష్యంగా పనిచేశారు తప్ప యువత గురించి ఆలోచన చేసిన దాఖలాలే లేవని ధ్వజమెత్తారు.

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో దేవాలయాలకు వెళ్లిన భక్తులు అనేక ఇబ్బందులకు గురయ్యే వారన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే భక్తులకు సౌకర్యాలు కల్పనే ముఖ్యమని అధికారులకు అదేశాలు ఇస్తున్నారు. అనంతపురంలో రథాన్ని దగ్ధం చేసిన ఘటనలో గంటల వ్యవధిలోనే నిందితుడిని అరెస్టు చేసేలా చర్యలు తీసుకుంది. అది కూటమి ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి అన్నారు. ఈ 100 రోజుల్లో అర్చకులకు వేతనాల పెంపు, శాంతిభద్రతలు పరిరక్షించే విషయంలో అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. దసరా మహోత్సవాల సందర్భంగా ప్రతి ఆలయం దగ్గర భక్తులకు వసతులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అంబటి రాంబాబు, పేర్ని నాని. గుడివాడ అమరనాథ్‌లు అవకులుచెవాకులు పేలుతున్నారని, తీరు మార్చుకోకుంటే కనీసం ప్రజా జీవితంలోకి రానివ్వకుండా ప్రజలే మీకు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# వరద బాధితులకు అండగా ఆపన్న హస్తాలు

## ముందుకొచ్చిన పలువురు దాతలు - మంత్రి లోకేష్‌కు విరాళాలు అందజేత

అమరావతి(చైతన్యరథం): వరద బాధితులను ఆదు కునేందుకు పలువురు దాతలు ముందుకు వచ్చారు. విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను సోమవారం కలిసి పలువురు ప్రముఖులు విరాళాలు అందజేశారు. కష్టాల్లో ఉన్న వారికి తమవంతు సాయం అందించిన దాతలకు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

విజయవాడకు చెందిన ఇండిపెండెంట్ స్కూల్స్ మేనేజ్ మెంట్స్ అసోసియేషన్(ICMA) ప్రతినిధులు రూ.50 లక్షలు.

కేరళకు చెందిన పెన్వర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఫిలిప్స్ థామస్ రూ.50 లక్షలు.

తూర్పుగోదావరిజిల్లాకు చెందిన శశి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడు టి.వేణుగోపాలకృష్ణ రూ.25 లక్షలు

అనంతపురానికి చెందిన కేఎమ్ షకీల్ సఫి నేతృత్వంలో ఏపీ వక్ఫ్ ఇన్‌స్టిట్యూషన్స్, ముతవల్లీస్ అండ్ మేనేజింగ్ కమిటీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు రూ.7,86,000.

గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ నేతృత్వంలో వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, నాయ కులు కలిపి రూ.3,36,000

తెనాలి పెదపర్తిపాలెంకు చెందిన అరుణోదయ మహిళా గ్రూప్ ఆధ్వర్యంలో రూ.1,21,000.

మచిలీపట్నంకు చెందిన ఎమ్.ధనలక్ష్మి రూ.లక్ష.

అనంతపురానికి చెందిన గుండిగ నాగరాజు రూ.10వేలు.















# మంగళగిరి నుంచి స్కిల్ సెన్సస్‌కు శ్రీకారం!

పైలట్ ప్రాజెక్టుగా అమలుకు యంత్రాంగం సర్వసన్నద్ధం

అమరావతి(చైతన్యరథం): దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్కిల్ సెన్సస్(నైపుణ్య గణన) ప్రాజెక్టుకు మంగళగిరి నుంచి శ్రీకారం చుడుతున్నారు. పైలట్ ప్రాజెక్టుగా మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంతో పాటు తుళ్లూరు మండలంలో స్కిల్ సెన్సస్ చేపట్టనున్నారు. స్కిల్ సెన్సస్ కోసం 100గ్రామ సచివాలయాల పరిధిలో వివరాల సేకరణకు సంబంధించిన లాగిన్ ఇచ్చారు.

మంగళగిరి నియోజకవర్గంలో 1,35,914 గృహాలు, తుళ్లూరు మండలంలో 25,507 గృహాలు కలిపి మొత్తం 1,61,421 కుటుంబాల నుంచి 675 మంది ఎన్యుమరేటర్లు స్కిల్‌సెన్సస్ చేపట్టనున్నారు. ఇందుకు అవసరమైన మొబైల్ యాప్ సిద్ధం చేశారు. ఎన్యుమరేటర్ల శిక్షణ కూడా పూర్తయింది. ఫీల్డ్ టీమ్స్‌కు సహాయం చేసేందుకు టెక్నికల్ టీమ్‌లను కూడా ఏర్పాటుచేశారు. ఇప్పటికే ఎన్యుమరేటర్లు, కుటుంబాలకు సంబంధించిన మ్యాపింగ్ పూర్తయింది. గ్రామ సచివాలయాలు, స్కిల్ డెవలప్‌మెంట్ శాఖ, సీడాప్, న్యాక్ విభాగాల సిబ్బంది స్కిల్ సెన్సస్ కార్యక్రమంలో పాలుపంచుకుంటారు. ఈ కార్యక్రమాన్ని స్కిల్ డెవలప్‌మెంట్ హెడ్ క్వార్టర్ నుంచి నిరంతరం పర్యవేక్షిస్తారు. పైలట్ ప్రాజెక్టులో ఏమైనా లోపాలు గమనిస్తే సరిదిద్ది రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ సెన్సస్ ప్రక్రియను ప్రారంభిస్తారు. యువతలో నైపుణ్యాలను గుర్తించి, అవసరమైన నైపుణ్యాభివృద్ధి అందించడం ద్వారా మెరుగైన ఉద్యోగావకాశాలు కల్పించడం స్కిల్ సెన్సస్ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం.





# 15 నుండి పూర్తి స్థాయిలో ఇసుక

- రీచ్‌లు ప్రారంభిస్తాం
- జగన్ రెడ్డి నిర్వాకంతోనే ఇసుక తవ్వకాలకు ఇబ్బందులు
- పేదలందరికీ ఇసుక ఉచితంగా అందించి తీరుతాం
- ఇసుక ఇక్కట్లు త్వరలోనే పరిష్కారమవుతాయన్న మంత్రి కొల్లు రవీంద్ర



విజయవాడ(చైతన్యరథం): గత ఐదేళ్ల అరాచక పాలనలో దెబ్బతిన్న వ్యవస్థలన్నింటినీ చక్కదిద్దుతున్నామని, వాటిని పునరుద్ధరించేందుకు కొంత సమయం పడుతోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. జగన్ రెడ్డి ఇసుకను ఆదాయ వనరుగా భావిస్తే.. మేము ప్రజలకు ఇసుక ఉచితంగా అందించాలని ఇప్పటికే నిర్ణయించాం. వరదలు, వర్షాకాలంలో ఇసుక రీచులు తవ్వకూడదనే ఎన్జీటీ ఆదేశాల మేరకు రీచుల్ని నిలిపివేశాం. అప్పటి వరకు స్టాక్ పాయింట్లలో ఉన్న నిల్వలు, డీ సిల్టేషన్ ద్వారా ఇసుక అందించాం. అక్టోబర్ 15 నుండి ఇసుక రీచుల్ని ప్రారంభించబోతున్నాం. అదే సమయంలో బోట్ మెన్ సొసైటీలు, పట్టా భూముల్లో ఇసుక తవ్వకాలను కూడా చేపడతాం. దూర ప్రాంతాలకు రవాణా ఛార్జీలు అధికం అవుతున్నాయనే సమస్యను అధిగమిస్తాం. సొంత అవసరాల కోసం ఎవరైనా అనుమతి తీసుకుని ఎడ్లబళ్లు, ట్రాక్టర్లలో నామమాత్రపు ఫీజు చెల్లించి తీసుకెళ్లొచ్చు. జగన్ రెడ్డి ఐదేళ్ల దోపిడీ, చేసిన అడ్డగోలు తవ్వకాలు, కేసుల కారణంగానే అన్ని రీచుల్ని ఒకేసారి ప్రారంభించలేకపోతున్నాం. అవాంతరాలన్నింటినీ అధిగమించి అక్టోబర్ 15 నుండి ప్రతి ఒక్కరికీ ఉచిత ఇసుకను అందించి తీరుతామని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

## కుటుంబ ఆదాయం రెట్టింపు కూటమి ప్రభుత్వ ధ్యేయం

ప్రతి కుటుంబ ఆదాయాన్ని పెంచుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిన మాటల్ని తు.చ తప్పకుండా సాధించి తీరుతామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. పెనమలూరు నియోజకవర్గం గండిగుంట గ్రామంలో కృష్ణా జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు దండమూడి చౌదరి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మంత్రి రవీంద్ర మాట్లాడుతూ ప్రజలకు మేలు చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్న ప్రభుత్వానికి చేదోడుగా స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకొచ్చి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయం. దండమూడి చౌదరి గతంలో కూడా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రస్తుతం 150 మంది మహిళలకు కుట్టు మిషన్లు అందించడం హర్షణీయం. పేదలకు ఉపాధి కల్పించడం ద్వారానే వారి ఆర్థిక స్థితి గతుల్ని మెరుగు పర్చే అవకాశం ఉంటుంది. అప్పుడే చంద్రబాబు చెప్పిన ఆదాయం రెట్టింపు సాకారమవుతుంది. టైలరింగ్ అంటే చిన్న వృత్తిగా చూసే పరిస్థితి నుండి.. అదే సామ్రాజ్యం అనేలా ఎదగాలని మంత్రి రవీంద్ర ఆకాంక్షించారు. ఆధునిక యంత్రాల వినియోగం, ఆధునిక పద్ధతుల్లో శిక్షణ పొందడం ద్వారా మెరుగైన ఉపాధి సాధించుకోవడానికి అవకాశం ఉంటుంది. ఇంటర్నెట్లో అనేక శిక్షణా వీడియోలు ఉంటాయని మహిళలు కొంత సమయం కేటాయించి నైపుణ్యాలు పెంచుకోవాలని సూచించారు. ప్రస్తుతం పిల్లల యూనిఫాం, రెడీమేడ్ వస్త్రాల కోసం ఎక్కడో బెంగాల్, తమిళనాడు లాంటి ప్రాంతాలకు వెళ్తున్నామని... ప్రభుత్వ సహకారంతో ఇక్కడే ఒక యూనిట్ ఏర్పాటు చేసుకునే అవకాశాన్ని పరిశీలించాలన్నారు. ఇక్కడ కుట్టు మిషన్లు తీసుకున్న 150 మంది మహిళలు ఏకమై వర్క్ ఆర్డర్లు తెచ్చుకుంటే మీరే పెద్ద ఆర్థిక శక్తిగా మారుతారన్నారు. ప్రభుత్వం నుండి అవసరమైన రుణాలు అందిపుచ్చుకోవాలని సూచించారు.

## సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తాం

చంద్రబాబు ప్రజల కోసం ఎంతలా ఆలోచిస్తారో మొన్న వరదల సమయంలో ప్రత్యక్షంగా చూశాం. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి.. 11 రోజులు కలెక్టరేట్లోనే ఉండి నిరంతరం సమీక్షించారు. పరిస్థితి మొత్తం మెరుగు పడిన తర్వాతే ఇంటికెళ్లారు. ఇలాంటి ప్రజల మనిషి ఉన్నప్పుడు మనం ఎందుకు అవకాశాలు అందిపుచ్చుకోకూడదు? సూపర్ సిక్స్ పథకాలన్నింటినీ అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. దీపావళి నుండి ప్రతి ఇంటికీ మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించబోతున్నాం. అదే సమయంలో సూపర్ సిక్స్ పథకాలను కూడా అమలు చేసి తీరుతాం. ఇది మంచి ప్రభుత్వమని ప్రతి ఒక్కరూ చెప్పేలా చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో వీసా అప్లికేషన్ సెంటర్ ఏర్పాటు చేయండి

**- యూఎస్ కాన్సులేట్ కార్యాలయ ప్రతినిధులను కోరిన హెూంమంత్రి అనిత**



అమరావతి(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో అమెరికా వీసా అప్లికేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని హైదరాబాద్‌లోని ఆ దేశ కాన్సులేట్ అధికారులను రాష్ట్ర హెూం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత కోరారు. హైదరాబాద్ నానక్‌రామ్‌గూడలోని యూఎస్ కాన్సులేట్ కార్యాలయ ప్రతినిధులతో సోమవారం మంత్రి అనిత సమావేశమయ్యారు. అమెరికా దౌత్య కార్యాలయ అధికారులైన పొలిటికల్ ఎకనమిక్ చీఫ్ ఫ్రాంక్ టల్లుటో, రీజనల్ సెక్యూరిటీ ఆఫీసర్ కలే సందులను హెూంమంత్రి కలిశారు. అమెరికా వెళ్లాలనుకునే వారి వీసా ఇంటర్వ్యూ నిరీక్షణ సమయం ఎక్కువగా ఉండడం, ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లాలనుకునే యువత ఎక్కువవుతుండడం వంటి కీలక అంశాలను హెూం మంత్రి అనిత ఈ సందర్భంగా వారితో చర్చించారు. అమెరికా వీసా కోసం ఏపీ యువత, పారిశ్రామికవేత్తలు, పర్యాటకులు పడే ఇబ్బందులను వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ లో 'వీసా అప్లికేషన్ సెంటర్ ఏర్పాటు' చేస్తే చాలా ఉపయోగకరంగా ఉంటుందని మంత్రి అనిత కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన యూఎస్ రాయబార కార్యాలయం సులభతరమైన వీసా విధానానికి గల మరిన్ని అవకాశాలు సహా సెంటర్ ఏర్పాటుపై పరిశీలిస్తామన్నారు. అమెరికా అభివృద్ధిలో తెలుగు ప్రజల పాత్ర, ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల గురించి ఈ సమావేశంలో హెూంమంత్రి చర్చించారు.

# పిడుగుపాటు మృతుల కుటుంబానికి మంత్రి సవిత పరామర్శ

**- ఎక్స్‌గ్రేషియా చెక్కులు అందజేత**



పెనుకొండ(చైతన్యరథం): సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం దిగువ గంగంపల్లి తాండాలో ఆదివారం తెల్లవారుజామున పిడుగు పడి చనిపోయిన దాశరథి నాయక్ కుటుంబాన్ని సోమవారం బీసీ సంక్షేమ, చేనేత, జౌళిశాఖల మంత్రి ఎస్ సవిత పరామర్శించారు. మృతుల ఇంటికి వెళ్లిన మంత్రి.. నాయక్ దంపతుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రభుత్వం ప్రకటించిన ఎక్స్‌గ్రేషియా చెక్కులను దాశరథి నాయక్ కుమారుడు జగదీష్ నాయక్‌కు అందజేశారు. పిడుగుపాటుకు ఇద్దరు మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే మంత్రి ఈ సమాచారాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయించారు. ఈ మేరకు

మృతులకు ఒక్కొక్కరికి రూ. 4 లక్షలు చొప్పున ఇద్దరికీ కలిపి రూ.8 లక్షల చెక్కు జగదీష్ నాయక్‌కు అందజేశారు. మృతి చెందిన ఒక్కో పాడి ఆవుకు రూ. 37,500 చొప్పున రెండు ఆవులకు 75,000 రూపాయలు చెక్కును కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో భాగ్యరేఖ, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ శుభ దాస్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ సచివాలయంలో కలిశారు. సీపీఐ నేతలతో కలిసి సీఎంను కలిసిన రామకృష్ణ... పలు ప్రజా సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. బుడమేరు, కొల్లేరు ఆక్రమణల తొలగింపు, పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయడం, గాంధీ జయంతి నాడు సత్ప్రవర్తన కలిగిన ఖైదీల విడుదలవంటి అంశాలపై ముఖ్యమంత్రికి రామకృష్ణ వినతిపత్రం సమర్పించారు.

# మ్యారేజ్ బ్రోకర్ అవతారమెత్తి ఉపాధ్యాయుడి మోసాలు

- కుమారుడితోనే పెళ్లిళ్లు చేయిస్తూ ఆడపిల్లల జీవితాలతో ఆటలు
- తన కుమార్తెకూ అన్యాయం చేశారని నెల్లూరు మహిళ గోడు
- చర్యలు తీసుకోవాలని ప్రజా వినతుల కార్యక్రమంలో విజ్ఞప్తి
- మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి పేరుతో నకిలీ డాక్టర్ల చెలగాటం
- చొక్కా విప్పించి దళితుడిని అవమానించిన పోలీసులు
- వైసీపీకి దాసోహమై తప్పుడు కేసులు పెడుతున్న ఎస్ఐ
- టీడీపీ కేంద్ర కార్యాలయానికి పోటెత్తిన ఫిర్యాదులు



మంగళగిరి(చైతన్యరథం): బడిలో పిల్లలకు పాఠాలు చెప్పాల్సిన టీచర్ మ్యారేజ్ బ్రోకర్‌గా మారాడు.. ఎవరైనా ఆడపిల్లలు పెళ్లి సంబంధాల కోసం ఆయన దగ్గరకు వెళితే తన కొడుక్కే వారితో పెళ్లి చేయించి రెండు మూడునెలలు గడిచాక వదిలేస్తూ ఆడపిల్లల జీవితాలతో ఆడుకుంటున్నాడు..తాము కూడా అతడి చేతిలో మోసపోయాం..కఠిన చర్యలుతీసుకుని న్యాయం చేయాలని బాధితురాలి తల్లి టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజావినతుల కార్యక్రమంలో ఫిర్యాదుచేసింది. సోమవారం మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్సీలు పరుచూరి అశోక్‌బాబు, బి.టి.నాయుడు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడి చేతిలో మోసపోయిన నెల్లూరు నుంచి వచ్చిన బాధిత కుటుంబానికి చెందిన మహిళ తనగోడు వెళ్లబోసుకుంది. ఉయ్యూరులో పనిచేస్తున్న ఉపాధ్యా యుడు శ్రీకృష్ణ బాగోతాన్ని వివరించింది. తన కూతు రుకు అన్యాయం చేసిన వారిని కఠినంగా శిక్షించి తమవద్ద నుంచి తీసుకున్న రూ.8లక్షలు తిరిగి ఇప్పించాలని వేడుకుంది. స్పందించిన మంత్రి ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే బాధితుల నుంచి అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కారానికి కృషిచేశారు.

## మల్టీస్పెషాలిటీ పేరుతో ప్రజల ప్రాణాలతో చెలగాటం

ఎటువంటి మెడికల్ క్వాలిఫికేషన్ లేకుండా ఓ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటుచేసి చికిత్స చేస్తూ ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారు. దీనిపై కాకినాడ పోలీసులకు, హెల్త్ డిపార్ట్‌మెంట్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు.. వంకా సత్యనారాయణ, శివ, వంకా సతీష్, వరలక్ష్మి, వంకా అనితలు ఓ బిల్డింగ్‌ను అద్దెకు తీసుకుని దానిని నడిపిస్తున్నారు. వారందరిపై చర్యలు తీసుకోవాలని కృపా పార్వతి అనే మహిళ ఫిర్యాదు చేశారు.

– గత ప్రభుత్వంలో ఉద్దేశపూర్వకంగా తొలగించిన చంద్రన్న సంచార చికిత్స 104 ఎంఎంయూ ఏఎన్‌ఎంలను తక్షణమే డీపీహెచ్, ఏపీవీవీపీ, డీఎంఈ తదితర విభాగాల్లో ఖాళీలలో కాంట్రాక్ట్ ఉద్యోగులుగా తిరిగి నియామకాలు చేపట్టి పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.

## తప్పుడు కేసు పెట్టిన ఎస్ఐపై చర్యలు తీసుకోవాలి

కడప జిల్లా సింహాద్రిపురం రావెలకొలను గ్రామానికి చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు సమస్యను వివరిస్తూ సెప్టెంబరు 24న తమ మీద వైసీపీ నేతలు దాడి చేయడానికి రాగావారిపై కేసు పెట్టేందుకు పోలీసుస్టేషన్ వెళ్లి ఫిర్యాదు చేస్తే అక్కడి ఎస్ఐ తమపైనే బైండోవర్ కేసు పెట్టారని ఫిర్యాదు చేశారు. ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని కోరారు.

– పెదకూరపాడు నియోజకవర్గం క్రోసూరు మండలం గాదెవారిపాలెం గ్రామానికి చెందిన గాదె సూర్యనారాయణ సమస్యను వివరిస్తూ 2019 టీడీపీ ప్రభుత్వంలో గ్రామాభివృద్ధికి కోసం పనులు చేయగా గత వైసీపీ ప్రభుత్వంలో వాటికి బిల్లులు ఇవ్వలేదని వివరించారు.బిల్లులు రాకపోవడంతో తమ కుటుంబం రోడ్డున పడిందని దయచేసి బిల్లులు ఇప్పించి ఆదుకోవాలని వేడుకున్నారు.

## భూమి కబ్జా చేసేందుకు వైసీపీ నేతల బెదిరింపులు

తమ భూమిని తాము రిజిస్ట్రేషన్ చేయించుకుంటుంటే వైసీపీ నేతలు అడ్డుతగులుతూ ఆ భూమి తమదని బెదిరిస్తున్నారు..తమకు వారసత్వంగా వచ్చిన భూమిపై బెదిరింపులకు దిగుతున్నారు. భూమి ఎవరిదో విచారించి తమను బెదిరిస్తున్న వెంకటరాయుడు, నారాయణరెడ్డి, కృష్ణారెడ్డిలపై చర్యలు తీసుకోవాలని సత్యసాయి జిల్లా కొత్తచెరువు మండలం బంగా రుచెన్నేపల్లి గ్రామానికి చెందిన ఎం.రామిరెడ్డి వినతిపత్రం అందజేశాడు.

– గత ప్రభుత్వం చేపట్టిన భూముల రీ సర్వే వల్ల తమ భూములకు 1బీ అడంగల్ రాకుండా పోయిందని కడప జిల్లా సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని భాకరపేట గ్రామసర్పంచ్ తెలిపాడు. తమ భూములకు ఆన్‌లైన్‌లో 1బీ అడంగల్ వచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

## భూములను వదిలేసి పోవాలని దాడులు చేస్తున్నారు

తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం గుమ్మళ్లదొడ్డి గ్రామంలో సుమారు తొమ్మిది ఎకరాల 25 సెంట్లను తమ పూర్వీకుల నుంచి అనుభవిస్తుండగా అగ్ర కులాలకు చెందిన కొంతమంది భూములను దురుద్దేశంతో కాజేయాలని తమపై దాడులు చేస్తున్నారని పలువురు ఫిర్యాదు చేశారు. గ్రామంలో అక్రమంగా కొండలను బ్లాస్ట్ చేసి దోచేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

– తనకు రావాల్సిన డబ్బులు అడిగితే తనను చంపేస్తానని మణిప్రసాద్‌రెడ్డి బెదిరి స్తున్నాడని కడప జిల్లా ప్రొద్దుటూరు మండలం గోపవరానికి చెందిన శ్రీకరం నాగరత్నమ్మ వాపోయారు. తన డబ్బు ఇప్పించి న్యాయం చేయాలని వేడుకుంది.

## వైసీపీ నేతలతో అధికారులు కుమ్మక్కై మోసం

కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలో గండికోట ముంపు గ్రామాలైన కె.బొమ్మేపల్లె, దొరువుపల్లె గ్రామంలో నివాసం లేని పులివెందుల, ఇతర గ్రామాలకు చెందిన వ్యక్తుల పేర్లతో నష్టపరిహారం పొందేందుకు వైసీపీ నేతలతో అధికారులు కుమ్మక్కై కోర్టును సైతం మోసం చేసేందుకు చూస్తున్నారని పలువురు ఫిర్యాదు చేశారు. వారిపై విచారణ జరిపించి మోసాలను అరికట్టాలని కోరారు.

– స్మశాన వాటికకు సర్వే చేసి హద్దులు చూపించి ఆక్రమణలు తొలగించాలని కోరితే అధికారులు పట్టించుకోలేదని మొగల్తూరు మండలం కొత్తూరు గ్రామ పంచాయతీ ప్రజలు ఫిర్యాదు చేశారు. దీనిపై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి ఆక్రమణలు తొలగించాలని వినతిపత్రం అందజేశారు.

## అప్పు తీసుకుని ఇవ్వకుండా ఎస్ఐ బెదిరింపులు

కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం టి.చౌదరివారిపల్లె గ్రామస్తుడు లింగం దిన్నె ఓబులరెడ్డి సమస్యను వివరిస్తూ నంద్యాల జిల్లా బనగానపల్లె సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తూ ప్రస్తుతం వీఆర్‌లో ఉన్న పోలు రామిరెడ్డి తనవద్ద డబ్బులు తీసుకుని తిరిగి ఇవ్వమంటే తప్పుడు కేసులు పెట్టి నీ అంతుచూస్తానని బెదిరిస్తున్నాడని వాపోయాడు. ఆయనపై చర్యలు తీసుకుని డబ్బులు తిరిగి ఇప్పించాలని కోరారు.

– ప్రకాశం జిల్లా సంతనూతలపాడు నియోజకవర్గం చీమకుర్తి మండలం గాడిపర్తివారిపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి మల్లిఖార్జున రెడ్డి 2024 సార్వత్రిక ఎన్నికల్లో నిబంధనలు ఉల్లంఘించి వైసీపీకి మద్దతుగా పోలింగ్ ఏజెంట్‌గా విధులు నిర్వహించారని విచారించి చర్యలు తీసుకోవాలని నారిపెద్ది వెంకట్రావు కోరారు.

– 26 జిల్లాల ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేస్తూ సభ్యుల పదవీ కాలం రెండేళ్ల నుంచి 5 సంవత్సరాలకు పెంచి గౌరవ వేతనం ఇవ్వాలని కోరారు. రాష్ట్రస్థాయిలో బస్ పాసులు, ప్రతి సభ్యుడికి ఐదు సెంట్ల స్థలం కేటాయించాలని వినతి పత్రం అందజేశారు.

## పరిహారం డబ్బు వేరొకరికి ఇచ్చి అధికారుల మోసం

వెలుగొండ ముంపు పొలాల్లో తమపొలం ఉందని.. దాని పరిహారం కొట్టేయడానికి అధికారులు కుట్రపన్ని తన తండ్రి పేరు మార్చి రూ.22, 13,564 పరిహారం మరొకరికి ఇచ్చి తనకు అన్యాయం చేశారని రాచర్ల మండలం చినగానిపల్లె గ్రామానికి చెందిన సయ్యద్ ఖాసీం ఫిర్యాదు చేశారు. వారి నుంచి పరిహారం ఇప్పించి న్యాయం చేయాలని వేడుకున్నాడు.

–28.11.2022నఇచ్చిన 6,100పోలీసు కానిస్టేబుల్ నోటిఫికేషన్ కోర్టుకేసులవల్ల ఆగిపోయిందని..దానిని త్వరగాపరిష్కరించి దేహదారుఢ్యపరీక్షలు,రాత పరీక్ష నిర్వహించి అర్హులకు న్యాయం చేయాలని డీవైఎఫ్ఐ రాష్ట్రఅధ్యక్షుడు వై.రాము వినతిపత్రం ఇచ్చారు.

## ఎస్ఐ, సీఐలపై చర్యలు తీసుకోవాలి

దళితకులానికి చెందినతాను నాయుడుపేట మున్సిపాలిటీలో 2021మున్సిపల్ ఎన్నికల సమయంలో 25వార్డుకు పోటీచేయగా ఎస్సై, సీఐలు తాను పసుపు చొక్కా వేసుకున్నానని విప్పదీయించిఅవమానించారని సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేటకు చెందిన దార్ల రాజేంద్ర తెలిపాడు.టీడీపీకార్యకర్తలపై చిన్నచూపు చూసిన పోలీసుఅధికారులను సస్పెండ్‌చేయాలని కోరాడు.

– 135 రోజుల నుంచి తమ కుమార్తె కనిపించడం లేదు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే వెళ్లి వెతుక్కోమని బాధ్యతారహితంగా సమాధానం చెబుతున్నారు. తమ బిడ్డ ఆచూకీ తెలిపి న్యాయం చేయాలని ప్రకాశం జిల్లా పొదిలి మండలానికి చెందిన నాగేంద్ర వినతిపత్రం అందజేశారు.







చైతన్యరథం

# డిక్లరేషన్‌పై జగన్ అనవసర రాద్ధాంతం!



హిందువుల మనోభావాలతో ఆడుకుంటూ డిక్లరేషన్‌పై మాజీ సీయం జగన్‌రెడ్డి అనవసర రాద్ధాంతం సృష్టించారు. ఎలాంటి లౌకిక వాదంలో, ఎలాంటి లౌకికదేశంలో మనం నివసిస్తున్నాం. ఇదెక్కడి హిందూత్వం. ఇదేం హిందూయిజం అంటూ వీరావేశం ప్రదర్శించారు. తాను నాలుగు గోడలమధ్య బైబిల్ చదువుతానని, బయట హిందూ, ముస్లిం మతాలను గౌరవిస్తానని, పార్శీ, సిక్కు మతాలనూ గౌరవిస్తానన్నారు. తిరుమల వేంకటేశ్వరుడిని దర్శించుకుంటానంటే తన మతమేమిటని అడుగుతారా? అని, తన మతం మానవత్వమని డిక్లరేషన్‌లో రాసుకోండి అంటూ టీటీడీపై చిందులు తొక్కారు. కానీ ఇదేమి దేశం, ఇదేమి హిందూయిజం అనడానికి జగన్‌కి అర్హత ఎక్కడిది? ఈ దేశంలో ఉండటం ఇష్టంలేకపోతే మరో దేశం వెళ్ళి పోవాల్సింది. అన్నీ జగన్‌రెడ్డి అనుకొన్నట్లు జరగవు. ఆలయ సాంప్రదాయాలు, నిబంధనలుంటాయి. అన్యమతస్తులు ఎవరైనా ఆలయంలోకి వెళ్లాలంటే ఆ ఆలయ నియమాలు పాటించి తీరాల్సిందే. ఈ నియమాలు కేవలం ఆంధ్రప్రదేశ్‌లోని ఆలయాలకు, హిందుమతానికే పరిమితం కాదు. దేశంలో అన్ని ఆలయాలలో నియమాలు పాటించాలి. మక్కాకి ముస్లింలకితప్ప వేరే వాళ్లకి అనుమతి లేదు. హిందువులకి సంబంధించి పూరి జగన్నాథ్ ఆలయంలోకి, కేరళ గురవయూర్ ఆలయంలోకి, వారణాసి కాశీ విశ్వనాథుని ఆలయంలోకి, భువనేశ్వర్ లింగరాజ్ ఆలయంలోకి, కేరళ అనంత పద్మనాభస్వామి ఆలయంలోకి, తమిళనాడు కామాక్షి అమ్మ ఆలయంలోకి, రాజస్థాన్ దిల్వారా ఆలయంలోకి.. ఇలా ఎన్నోచోట్ల ఆలయాల్లోకి హిందువులకి మాత్రమే అనుమతి. తమిళనాడులో చాలా దేవాలయాల్లో హిందూ కానివాళ్లు ధ్వజ స్థంభం కూడా దాటి రాకూడదు. ధ్వజస్థంభం వరకూ కూడా దేవాలయ నియమాలు పాటించాలి. ఆఖరకి పక్కదేశం నేపాల్‌లో పశుపతినాథ్ ఆలయంలోకి హిందువులకి మాత్రమే అనుమతి వుంది. వేరే మతస్థులు హిందూ ఆలయల్లోకి వెళ్లి, తెలిసో తెలియకో తమ మత పద్ధతుల ప్రకారం ప్రార్ధనచేస్తే లోపల గొడవలయ్యే అవకాశముంటుంది. ఇలా ఎన్నో విషయాలను దృష్టిలో పెట్టుకునే, డిక్లరేషన్ చేసేటప్పుడు ఆ గుడి ప్రార్ధనా పద్ధతులు, నియమాలు అన్నీ సమాచారం తెలుసుకుని, వాటికి అనుగుణంగా వుంటానని డిక్లరేషన్ ఇవాల్సి వుంది.

పవిత్రమైన తిరుమల క్షేత్రంలో ఐదేళ్ల ఎన్నో అపచారాలు జరిగాయి. స్వామివారి కైంకర్యాలు, పూజలు, టికెట్లు, కాంట్రాక్టులలో అవినీతి జరిగింది. అన్యమతస్థుడైన జగన్ సనాతన ధర్మంపై కుట్రలు చేసారు. తిరుమలకు 11సార్లు వచ్చానని చెప్పుకుంటున్న జగన్ ఒక్కసారీ భార్యతో కలిసి శ్రీ వేంకటేశ్వరుడికి పట్టువస్త్రాలు సమర్పించిన దాఖలాలు లేవు.

శ్రీవారిని దర్శించుకునేందుకు ముందుగా డిక్లరేషన్ ఫారంపై సంతకం చేసే సంప్రదాయం బ్రిటీష్‌కాలం నుంచే అమల్లో ఉంది. ఇతర మతాలకు చెందిన వ్యక్తులు స్వామిని దర్శించుకునేందుకు వస్తే కచ్చితంగా డిక్లరేషన్ ఇవ్వాలని 1990 ఏప్రిల్ 11న అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేవాదాయ చట్టం 30/1987ని అనుసరించి అప్పటి ప్రభుత్వం జీఓ విడుదల చేసింది. ఐదేళ్ల అడిగేవాళ్లు లేరని, చేతిలో అధికారంవుందని అన్యమతస్థుడైన జగన్‌రెడ్డి ఆలయంలోకి ప్రవేశించారు డిక్లరేషన్ లేకుండానే. శ్రీ వేంకటేశ్వరస్వామే జగన్‌రెడ్డిని నేడు అడ్డుకున్నారు. అన్యమతస్థులు ఎంతటివారైనా తిరుపతి ఆలయ నియమాలు పాటించి తీరాల్సిందే. స్వామివారిపై భక్తిని, హిందూమత విశ్వాసాలను గౌరవిస్తున్నట్లు డిక్లరేషన్ ఇచ్చి ఆలయంలోకి ప్రవేశించవచ్చు. జగన్ పాలనలో తిరుమలలో అనేక పాపాలు జరిగాయి. తిరుమల తిరుపతిలో ఆగమశాస్త్రాలు, తితిదే నిబంధనలు తప్పకుండా అమలు జరగాలి. గతంలోలేని డిక్లరేషన్ విధానం ఇప్పుడు ఎందుకు అని జగన్ ప్రశ్నించడం ఆయన అజ్ఞానానికి నిదర్శనం. గతంలో పనిచేసిన తితిదే ఛైర్మన్, ఆయన బాబాయి.. జగన్ సేవలో తరించారు కాబట్టే డిక్లరేషన్‌ను పక్కన బెట్టారు. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకుంటానని రద్దు చేసుకోవడం ద్వారా జగన్ తన వికృత నైజాన్ని మరోసారి చాటుకొన్నారు. హిందూ ఆచారాలకు, సంప్రదాయాలకు తాను వ్యతిరేకినని బయట పెట్టుకొన్నారు. దళితులు కూడా హిందువులేనని, వారికి తిరుమల శ్రీవారిని దర్శించుకొనే హక్కువుందని జగన్‌రెడ్డి తెలుసుకోవాలి. డిక్లరేషన్‌పై సంతకం చెయ్యడం ఇష్టంలేకనే జగన్ నాకే ఇలావుంటే.. దళితుల పరిస్థితి ఏమిటని కులాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. సీయంగా పనిచేసిన జగన్‌రెడ్డికి తితిదే విధించిన నిబంధనలు మతానికో, కులానికో కాదని తెలియదా? మీ దృష్టిలో దేవాలయమంటే ఒక పార్కు అనుకొంటున్నారా? మీ హయాంలో సనాతన ధర్మంపై నమ్మకం లేనివారితో తితిదే బోర్డును నింపేశారు. తిరుమల శ్రీవారి ఆలయంలో డిక్లరేషన్ మీద సంతకం చేయాల్సి వస్తుందనే అసలు విషయాన్ని పక్కదారి పట్టించేందుకే జగన్‌రెడ్డి తిరుమల దర్శనం రద్దుచేసుకొని తనను అడ్డుకొన్నారని సాకులు చెబుతూ తప్పును ఒప్పుగా చూపించే ప్రయత్నం చేసారు.

తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిపై తనకు భక్తి విశ్వాసాలు లేవని ఆయన తనంతట తానుగా చెప్పడమే కాకుండా అన్యమతస్థులు తిరుమలకు వస్తే వెంకన్నపై విశ్వాసం ఉందని డిక్లరేషన్ ఇవ్వాలంటూ తరతరాలుగా ఉన్న నిబంధనను తప్పుపట్టారు. మచ్చుకైనా మానవత్వం కనపడని, రాక్షసత్వానికి ప్రతిరూపమైన వ్యక్తి -మానవత్వం నామతం అనడం చూసి జనం నవ్వుకొంటున్నారు. అధికారం కోసం సొంత బాబాయిని గొడ్డలితో నరికించి శవానికి కుట్లువేసి గుండెపోటుగా చిత్రించడం మానవత్వమా? అంటున్నారు ప్రజలు. దళిత కారు డ్రైవర్‌ను హత్యచేసి శవాన్ని డోర్ డెలివరీ చెయ్యడం మానవత్వమా? తోడబుట్టిన చెల్లెలును పార్టీ కార్యకర్తలతో బూతులు తిట్టించడం మానవత్వమా? మానవత్వం అన్న పదం పలకడానికి అర్హత వున్నదా జగన్‌రెడ్డి? అంటున్నారు ప్రజలు. వాస్తవానికి జగన్‌రెడ్డి కుటుంబానికి ఆ దేవదేవుడిపై నమ్మకం, విశ్వాసాలు లేవు. క్రైస్తవ మతాన్ని ఆచరించే వైఎస్ కుటుంబంలోని మహిళలు తిరుమల కొండకు వెళ్లి దేవదేవుడిని దర్శించుకోవడానికి కూడా ఇష్టపడరు. శ్రీ వెంకటేశ్వరస్వామి దర్శనం కోసం దేశవ్యాప్తంగా ఇతర మతస్తులు అనేకులు తిరుమల శ్రీవారిని దర్శించుకుంటారు. డిక్లరేషన్ ఇస్తారు. ఇచ్చినంత మాత్రాన వారు తమ సొంత మతాన్ని వదులుకున్నట్లు కాదు. వేంకటేశ్వరుడిపై విశ్వాసం ఉందని అంగీకరించినంత మాత్రాన తమ ఆచారాలను వదిలేసినట్లు కాదు. గతంలో అనేకమంది ప్రముఖులు ఎలాంటి భేషజాలకు పోకుండా డిక్లరేషన్‌పై సంతకం చేశాకే దర్శనానికి వెళ్లారు. వారికన్నా జగన్‌రెడ్డి గొప్పవాడా? డిక్లరేషన్ ఇవ్వడానికి ఇతనికి మాత్రం అహం అడ్డొచ్చింది. జగన్ తిరుమలకు వెళతారని తెలిసి డిక్లరేషన్‌పై సంతకం చేస్తే సరిపోతుందని టీటీడీ సూచించింది. దీనికి అంత రాద్ధాంతం అవసరమా? జగన్ రెడ్డి తిరుమల పర్యటనను ఎవరూ అడ్డుకోలేదు. దీనిని బలప్రదర్శనగా మార్చి రాజకీయం చేసి లబ్ధి పొందాలని చూశారు. అది ఆయనకే బూమరాంగ్ అయ్యింది.

గతంలో రాష్ట్రపతిగా ఉన్న సమయంలో మహ్మదీయుడైన ఏపీజే అబ్దుల్ కలాం సైతం డిక్లరేషన్ ఇచ్చి.. కలియుగ దైవాన్ని దర్శించుకున్నారు. దేశంలో గొప్ప మేధావిగా పేరొందిన ఆయన రాష్ట్రపతి హెూదాలో ఉన్నా వేంకటేశ్వరుడి దర్శనం, సంప్రదాయాలు, నిబంధనల పాటింపు విషయంలో విజ్ఞత ప్రదర్శించారు. నిన్న సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ కూడా తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆయనవెంట వచ్చిన సిబ్బందిలో కొందరు అన్యమతస్థులు కావడంతో ఆలయ సంప్రదాయాల ప్రకారం, వచ్చినవారితో తమకు శ్రీవారిపై విశ్వాసం వుందని ఆయన స్వయంగా డిక్లరేషన్ ఇప్పించారు. విజ్ఞత వున్నవారు ఆలయ సంప్రదాయాలు, నిబంధనలు, పద్ధతులు పాటించే తీరు ఇది. కానీ విషం తప్ప విజ్ఞత లేని జగన్‌రెడ్డి డిక్లరేషన్ ఇవ్వడానికి అంగీకరించకుండా తిరుమల పర్యటనను రద్దుచేసుకొని రచ్చ రాద్ధాంతం సృష్టించారు. అబ్దుల్ కలాం కంటే, సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్‌కంటే జగన్‌రెడ్డి గొప్పవాడా? రాష్ట్రపతిగా ఉన్న సమయంలో వేంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకోవాలని భావించిన కలాం, తన కార్యాలయం అధికారిని పిలిపించి తిరుమలలో ఎలాంటి సంప్రదాయాలు పాటించాలనే వివరాలు తెలుసుకొని కలాం తిరుమల వేంకటేశ్వరుడిని దర్శించుకొని వెళ్లారు. హిందువుల ఓట్లు దూరం కాకూడదన్న కారణంగానే శ్రీవెంకటేశ్వర స్వామిపై నమ్మకం లేకపోయినా జగన్‌రెడ్డి కానీ, ఆయన తండ్రి రాజశేఖరరెడ్డి కానీ తిరుమల వెళ్లేవారు. కానీ వైఎస్ భార్య విజయలక్ష్మిగానీ, జగన్‌రెడ్డి భార్య భారతిగానీ ఎన్నడూ తిరుమల వెళ్లలేదు. వెంకటేశ్వరస్వామి దర్శనానికి తాను వెళ్లకుండా ఆంక్షల పేరిట అడ్డుకుందంటూ రాష్ట్ర ప్రభుత్వంపై నిందలు వేసి పర్యటనను రద్దు చేసుకొన్న జగన్‌రెడ్డి, బెంగళూరు పారిపోయారు. రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల్లో పూజలు చేయాలంటూ వైసీపీ శ్రేణులకు తాను పిలుపునిచ్చిన కార్యక్రమం అమలు తీరునూ సమీక్షించను లేదు. ఆ కార్యక్రమంలో ఆయన పాల్గొన లేదు. సాకులు చెబుతూ దైవదర్శనాన్ని రద్దు చసుకొని అనవసర రాద్ధాంతం చెయ్యడం ఏమిటి? అని నిలదీస్తున్నారు ప్రజలు.



నీరుకొండ ప్రసాద్

## జగన్‌రెడ్డి మతం క్రూరత్వం

**- మంత్రి అనగాని ధ్వజం**

అమరావతి(చైతన్యరథం): జగన్‌రెడ్డి మతం మానవత్వం కాదు క్రూరత్వమని రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ ధ్వజమెత్తారు. గత ఐదేళ్ల పాలనలో తన క్రూరత్వంతో ప్రజలను ఇబ్బందులు పెట్టడమే కాక, పేదవారికి శ్రీవారి దర్శనం దక్కకుండా చేశారని విమర్శించారు. దేవుడి ఆస్తులను కూడా కొల్లగొట్టారని చెప్పారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాయలంలో సోమవారం తనను కలిసిన మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందనేది వాస్తవమన్నారు. అయితే జగన్‌రెడ్డి కానీ, వైసీపీ నేతలు కానీ హిందుమతం, దేశం గురించి చేసిన వ్యాఖ్యలు బాధకరమన్నారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందని వైసీపీ నేతలకు కూడా తెలుసునని, అయితే తప్పును ఒప్పుకోలేక, క్షమాపణలు కోరలేక, దేవుడ్ని నమ్మక వెకిలి వేషాలు వేస్తూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభావాలు దెబ్బతీస్తున్నారని అన్నారు. ఏ దేవాలయానికి వెళ్లినా అక్కడి సంప్రదాయాలు పాటించడం అనేది కనీస ధర్మమన్నారు. కానీ జగన్‌రెడ్డి.. శ్రీవారిపైన విశ్వాసం లేక, డిక్లరేషన్ ఇవ్వడం ఇష్టం లేకే తిరుమల పర్యటనను రద్దు చేసుకొని తిరిగి కూటమి ప్రభుత్వంపై అభాండాలు వేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేర్చే విధంగా కూటమి ప్రభుత్వ వందరోజుల పాలనసాగిందన్నారు. జగన్‌రెడ్డి పేద ప్రజల కడుపు కొట్టేలా అన్న క్యాంటీన్లను మూసేస్తే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటి దశలో 100అన్న క్యాంటీన్లను, మలి దశలో 75 క్యాంటీన్లను ప్రారంభించినట్లు చెప్పారు.



అలాగే హామీఇచ్చిన మేరకు ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని రద్దు చేశామన్నారు. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా ఒకటో తేదీనే లబ్ధిదారులకు పింఛన్ అందజేస్తున్నట్లు చెప్పారు. విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ నియోజకవర్గంలో నైపుణ్య గణన ప్రారంభించినట్లు చెప్పారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఒకే రోజున 13వేల పైచిలుకు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి భవిష్యత్తు కర్తవ్యాలను సూచించినట్లు చెప్పారు. ఈ వంద రోజుల్లో సంక్షేమాన్ని, ప్రగతిని రెండు కళ్లుగా చూసుకుంటూ ముందుకెళ్తున్నట్లు తెలిపారు. భారీ వర్షాలు, వరదల వల్ల రెవిన్యూ సదస్సులు కొంత ఆలస్యమయ్యాయన్నారు. కొద్ది రోజుల్లో రెవిన్యూ సదస్సులతోపాటు రీసర్వే పూర్తయిన గ్రామాల్లో జరిగిన తప్పులను సరిదిద్దే ప్రక్రియ చేపడతామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

చైతన్యరథం

# ప్రజల మనస్సుల్లో జయప్రకాష్‌కు శాశ్వత స్థానం

- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నివాళి
- సంతాప సభలో నివాళులర్పించిన పలువురు రాజకీయ ప్రముఖులు



విజయవాడ(చైతన్యరథం): ప్రజా ప్రతినిధిగా, రాజకీయ విశ్లేషకునిగా అడుసుమిల్లి జయప్రకాష్ ప్రజల మనస్సులో శాశ్వతంగా నిలిచిపోతారని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. సోమవారం విజయవాడ శేషసాయి కళ్యాణ మండపంలో దివంగత జయప్రకాష్ సంతాప కార్యక్రమం, పెద్దకర్మ నిర్వహించగా, పలువురు ప్రముఖులు హాజరై ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ జయప్రకాష్ విజయవాడ ప్రత్యక్ష రాజకీయలలో క్రియాశీలక పాత్ర పోషించారని, తుదిశ్వాస విడిచే వరకు బెజవాడ రాజకీయాలలో తన పాత్రను పోషించారన్నారు. తెలుగుదేశం పార్టీ తొలి శాసనసభ్యులలో ఒకరిగా ప్రజా సమస్యల పరిష్కారంలో తనదైన పాత్రను పోషించారన్నారు. చివరి వరకు విజయవాడ వికాసం పట్ల శ్రద్ధ చూపారన్నారు.

విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ప్రత్యక్ష రాజకీయాల నుండి వెనుదిరిగినా పరోక్ష రాజకీయాలలో క్రియాశీలక పాత్ర పోషించేవారన్నారు. మచిలీపట్నం పార్లమెంటు సభ్యుడు వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ వ్యక్తిగతంగా మంచి స్నేహ పూర్వకంగా ఉండేవారన్నారు. కార్యక్రమంలో శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, గద్దె రామ్మోహన్, కామినేని శ్రీనివాస్, వెనిగళ్ల రాము, వివిధ పార్టీలకు చెందిన మాజీ ఎంపీలు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, కేవీపీ రామచంద్రరావు, వద్దే శోభనాదేశ్వరరావు, లగడపాటి రాజగోపాల్, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్‌రావు, మాజీ ఎంఎల్‌ఏ మల్లాది విష్ణు, జయప్రకాష్ అభిమానులు, ఆయన కుమారుడు అడుసుమిల్లి శ్రీతిరుమలేష్, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెంనాయుడు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ తదితర ప్రముఖులు జయప్రకాష్ మృతి అనంతరం ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

తెలుగుదేశం పార్టీకి సంబంధించి తొలితరం శాసనసభ్యునిగా 1983-1985 మధ్యకాలంలో అడుసుమిల్లి నగరానికి సేవలు అందించారు. తెలుగుదేశం వ్యవస్థాపక సభ్యుడైన అడుసుమిల్లి జయప్రకాశ్ 1983లో పార్టీ తరఫున విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలుపొందారు. తరువాత విజయవాడ నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా కూడా పనిచేసారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో ఉన్న జయప్రకాష్ హైదరాబాద్ ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంట్రాలజీలో లంగ్ ఇన్ఫెక్షన్‌కు చికిత్స పొందుతూ సెప్టెంబరు 20వ తేదీన మృతి చెందారు. విద్యార్థి దశలోనే రాజకీయాల పట్ల ఆకర్షితులైన జయప్రకాష్ కాంగ్రెస్‌లో విద్యార్థి నాయకునిగా పనిచేసారు. తరువాత నందమూరి తారక రామారావు పిలుపుతో తెలుగుదేశం పార్టీలో చేరి శాసన సభ్యునిగా గెలుపొందారు. కాకాని వెంకటరత్నం అనుచరుడుగా ఆంధ్రోద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. సమైక్యాంధ్ర ఉద్యమంలో ఆయన కీలకపాత్ర పోషించారు. రాష్ట్ర విభజన తర్వాత ఏ రాజకీయ పార్టీతోనూ సంబంధాలు కొనసాగించకుండా క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉంటున్న అడుసుమిల్లి జయప్రకాశ్ ఎన్నో రాజకీయ వ్యాసాలు రాయడమే కాక, టీవీ ఇంటర్వ్యూల్లో వర్తమాన రాజకీయాలను విశ్లేషించి మంచి రాజకీయ వ్యాఖ్యాతగా గుర్తింపు పొందారు.







## భారతీయ తత్వశాస్త్రాన్ని విశ్వవ్యాప్తం చేసిన సచ్చిదానందమూర్తి

*- శత జయంతి కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు*



గుంటూరు: భారతీయ తత్వశాస్త్రాన్ని ఆచార్య కొత్త సచ్చిదానందమూర్తి విశ్వ వ్యాప్తం చేశారని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు కొనియాడారు. గుంటూరు జిల్లా నాగార్జున విశ్వవిద్యాలయంలో సోమవారం నిర్వ హించిన ప్రముఖ తత్వవేత్త కొత్త సచ్చిదానందమూర్తి శత జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సచ్చిదానంద మూర్తి చిత్రంతో పోస్టల్ శాఖ విదుదల చేసిన పోస్టల్ కవర్‌ను వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..భారతీయతత్వ శాస్త్రంలో లౌకిక, అలౌకిక అంశాలతో పాటు... కాస్మాలజీ, మెటా ఫిజిక్స్ వంటి ఆధునిక శాస్త్రాలు కూడా ఉన్నాయన్నారు. చైతన్యం, జ్ఞాన సముపార్జన అంశాల్లో భారత్ ప్రపంచంలోని చాలా దేశాల కంటే ముందంజలో ఉందన్నారు. ఆచార్య నాగార్జునుడు, ఆది శంకరాచార్యులు, బుద్ధుడు, పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, వేమన వంటి వారిని భారతీయతత్వానికి మూలపురుషులుగా అభివర్ణించారు. తర్వాత కాలంలో జిడ్డు కృష్ణమూర్తి, సర్వేపల్లి రాధాకృష్ణన్‌తో పాటు కొత్త సచ్చిదానంద మూర్తి భారత తత్వశాస్త్రాన్ని విశ్వవ్యాప్తం చేశారని కొనియాడారు. మన ఉపనిషత్తుల్లో ఎన్నో మంచి అంశాలు ఉన్నాయన్నారు. భారతీయ మూలాల్లోకి వెళ్లి మన తత్వశాస్త్రాన్ని నేటి తరానికి అందించిన మహనీయుడు సచ్చిదానంద మూర్తి అని, ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలని ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, యూనివర్సిటీ ఉపకులపతి గంగాధరరావుతోపాటు, అధికారులు పాల్గొన్నారు.

## తిరుమల లడ్డూ కల్తీపై మూడోరోజూ సిట్ విచారణ



తిరుమల: తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగించిన వ్యవహారంలో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణ మూడో రోజు సోమవారం కూడా కొనసాగింది. తిరుపతి నుంచి ఉదయం 10 గంటలకు తిరుమల చేరుకున్న దర్యాప్తు బృందం.. టీటీడీ పిండిమర, ల్యాబ్‌లో విస్తృతంగా తనిఖీలు చేసి అక్కడి వారిని విచారించింది. ప్రసాదాల తయారీకి వినియోగించే ముడి సరకులు నిల్వ చేసే గోదాములను సైతం సిట్ అధికారులు తనిఖీ చేశారు. ఇప్పటికే నిల్వ చేసిన వాటి నాణ్యతను పరిశీలించారు. టీటీడీ కొనుగోలు చేసే వస్తువుల నాణ్యతను ఏ విధంగా పరిశీలిస్తారనే అంశాన్ని అక్కడి సిబ్బందిని అడిగి వివరంగా తెలుసుకున్నారు. ప్రసాదాల తయారీకి వినియోగించే నెయ్యి నాణ్యతను ఏ విధంగా పరీక్షిస్తారు.. ఎలాంటి ప్రమాణాలు పాటిస్తారనే విషయాలను టీటీడీ సాంకేతిక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. దర్యాప్తు చేస్తున్న సమయంలోనే తిరుమలకు చేరుకున్న నెయ్యి ట్యాంకర్ల నుంచి నమూనాలను సేకరించారు. నెయ్యి నాణ్యతను పరీక్షించే ప్రక్రియను దగ్గరుండి పర్యవేక్షించారు. లడ్డూ పోటులో విధులు నిర్వర్తించే ఉద్యోగులను విచారించాల్సి ఉండగా.. సమయం లేకపోవడంతో కుదరలేదని సిట్ అధికారులు తెలిపారు.

## పీఎం జనఆరోగ్య యోజనకు ఆరేళ్లు పూర్తి

*- ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్ ర్యాలీ*

విజయవాడ(చైతన్యరథం): ఇంటింటికీ ఆరోగ్యం, ఆయుష్మాన్ భారత్ పేరుతో ర్యాలీ నిర్వహించడం అభినందనీయమని ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ సీఈవో డాక్టర్ జి.లక్ష్మీ షా అన్నారు. పేదలకు, అర్హులైన వారికి ఉచిత వైద్యం అందచేయడం సంతోషకరమని, ఈ సేవలకు పునరంకితమవుదామన్నారు. ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన కార్యక్రమం ఆరేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళగిరి చేనేత సర్కిల్ వద్ద మానవహారం నిర్వహించారు. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ పై వర్క్ షాపు నిర్వహించారు. రోగుల రికార్డులు, రిపోర్టులు డిజిటలైజ్ చేయడంపై అవగాహన కల్పించారు. నెట్వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్స్, యాజమాన్యాలకు త్వరలో ప్రవేశ పెట్టబోతున్న హైబ్రిడ్ విధానం గురించి వివరించి, వారి నుండి సలహాలు, సూచనలు తీసుకున్నామని, వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అందరికీ ఆమోద యోగ్యమైన నిర్ణయాన్ని తీసుకుంటామని లక్ష్మీ షా ఈ సందర్భంగా తెలిపారు. రోడ్డు ప్రమాదాలకు గురైన వారికి అత్యవసర చికిత్స అందించటం గురించిన మార్గదర్శకాలను ఆసుపత్రులకు వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో నెట్వర్క్ హాస్పిటల్స్ యాజమాన్యాల ప్రతినిధులు, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు..

## ఓటర్ల నమోదుకు ఈసీ నోటిఫికేషన్

అమరావతి: ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజవర్గ పరిధిలో ఓటర్ల నమోదుకు ఎన్నికల సంఘం (ఈసీ) నోటిఫికేషన్ జారీ చేసింది. అక్టోబరు 1 నుంచి నవంబరు 6 వరకు ఈ జిల్లాల పరిధిలో పట్టభద్రులైన ఓటర్ల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఫాం-18 ద్వారా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని ఈసీ సూచించింది. నవంబర్ 23న ఓటర్ల జాబితా ముసాయిదాను ప్రకటించనున్నారు. డిసెంబర్ 9 వరకు అభ్యంతరాలను స్వీకరించి.. అదే నెల 30న తుది జాబితాను వెల్లడించనున్నారు. ఇప్పటికే ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గాల్లో ఓటర్ల నమోదుకు ఈసీ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే.

# పట్టభద్రుల ఓట్లు నమోదు చేయాలి

◆టీడీపీ శ్రేణులకు ఎమ్మెల్యే గద్దె పిలుపు



విజయవాడ, చైతన్యరథం: కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఒక బాధ్యతగా తీసుకుని పెద్దఎత్తున ఓట్లు నమోదు చేయాలని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పార్టీశ్రేణులకు పిలుపునిచ్చారు.అశోక్ నగర్‌లోని తూర్పు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం తూర్పు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశం ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశంలో ఎమ్మెల్యే గద్దె మాట్లాడుతూ పట్టభద్రుల ఎన్నికల్లో ఓటరు నమోదు కార్యక్రమానికి ఎన్నికల సంఘం అవకాశం కల్పించిందని, అందువల్ల తెలుగుదేశం పార్టీ శ్రేణులంతా కూడా ఈ ఓట్ల నమోదు కార్యక్రమంలో పాల్గొని ఓట్లు నమోదు చేయాలన్నారు. గతంలో తూర్పు నియోజకవర్గంలో 18 వేలకు పైగా పట్టభద్రుల ఓటర్లు ఉన్నారని, వారితో పాటు కొత్తగా అర్హులైన వారందరిని కూడా ఓటర్లుగా నమోదు చేయాలని తెలిపారు. 2021వ తేదీ అక్టోబర్ నాటికి కావలసిన విద్యార్హతలు పూర్తి చేసుకున్నవారు మాత్రమే ఓటరు నమోదుకు అర్హులని తెలిపారు. కూటమి ఉమ్మడి అభ్యర్థిగా ఆలపాటి రాజాను ప్రకటించడం జరిగిందని, ఆయనను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించేందుకు పార్టీశ్రేణులు ఓటరు నమోదు చేయాలన్నారు.

అక్టోబర్ 1వ తేదీ నుంచి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రారంభించనున్నదన్నారు. 2024 ఎన్నికల్లో గెలిచిన ఉత్సాహంతో పెద్దఎత్తున సభ్యత్వ నమోదును నిర్వహించి జిల్లాలో మొదటి స్థానంలో ఉండేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. నూతన పద్ధతిలో వాట్సాప్, టెలిగ్రామ్, వెబ్‌సైట్ ద్వారా సభ్యత్వ నమోదు ప్రక్రియ జరుగుతుందని, సభ్యత్వం తీసుకున్నవారికి వెంటనే కార్డు కూడా ఇచ్చేందుకు తాను అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో గన్నే నారాయణ ప్రసాద్, ఎస్. ఫిరోజ్, చెన్నుపాటి గాంధీ, గుండు శ్రీను, కార్పొరేటర్లు జాస్తి సాంబశివరావు, ముమ్మనేని ప్రసాద్, దేవినేని అపర్ణ, చెన్నుపాటి ఉషారాణి, క్రాంతిశ్రీ, నందిపాటి దేవానంద్, రత్నం రమేష్, దాసరి గాబ్రియేలు, గొరిపర్తి నామేశ్వరరావు, సొంగా సంజయవర్మ, వేముల దుర్గారావు, రాయి రంగమ్మ, పలిశెట్టి అన్నారావు, పటమట సతీష్ చంద్ర, చిప్పాడ నాగేశ్వరరావు, శాయన సత్యనారాయణ, పదాల గంగాధర్, గుండు శ్రీనివాస్, దోమకొండ రత్నాకర్, కోనేరు రాజేష్, గొల్లపూడి నాగేశ్వరరావు, జాస్తి లక్ష్మీపతి, వేములపల్లి రంగారావు, తాడి బాబూరావు, భాగం సాయి ప్రసాద్, యలమంచిలి దేవేంద్ర, పఠాన్ హయాక్షన్ తదితరులు పాల్గొన్నారు.



# దాతల చేయూత అభినందనీయం

◆ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ప్రశంస

విజయవాడ, చైతన్యరథం: తూర్పు నియోజకవర్గ పరిధిలోని 8వ డివిజన్ గాయత్రినగర్‌కు చెందిన భారతి కిట్టీ పార్టీ తరపున లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని వరద బాధితుల సహాయ నిధికి సోమవారం అందచేశారు. ఈ చెక్కునుఎమ్మెల్యే గద్దె రామమోహన్‌కు గాయత్రినగర్‌లో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ విజయవాడ చరిత్రలో ఎన్నడూ చూడని వరదలు రావడంతో వరద ముంపు ప్రాంతాల్లోని ప్రజలు ఇబ్బందులు పడ్డారని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బాధితులను ఆదుకోడానికి అన్ని రకాల సహాయక చర్యలు దగ్గర ఉండి పర్యవేక్షించారని చెప్పారు. వరద బాధితులను ఆదుకోడానికి ప్రభుత్వం చేస్తున్న సేవా కార్యక్రమాలకు తోడుగా దాతలు కూడా ముందుకు వచ్చి విరాళాలు అందచేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, గుత్తికొండ సురేష్, ఆర్.మణికుమారి, టి.ఎస్. పద్మావతి, విజయలక్ష్మి, జాస్తి లక్ష్మీపతి, మల్లెల రామకృష్ణ, వీరమాచనేని రంగారావు తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

◆ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆదేశం

జగ్గయ్యపేట, చైతన్యరథం: పేదలకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. పట్టణంలోని ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ, వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చే పేదలకు నాణ్యమైన వైద్యం అందించడంతో పాటు ప్రతి వైద్య సేవలోనూ బాధ్యతగా వ్యవహరించాలని పేర్కొన్నారు. హాస్పిటల్‌కు కావలసిన అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హాస్పిటల్ సూపరింటెండెంట్ హరికృష్ణ మెంబర్ కన్వీనర్ హోదాలో అజెండా అంశాలపై కమిటీకి నివేదించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ సెక్రటరీ మైనేని రాధాకృష్ణ, హాస్పటల్ డెవలప్మెంట్ మెంబర్స్ ఎలమంచిలి వెంకటలక్ష్మి, పద్మనాభుని కుటుంబరావు, గుడిసె నాగేశ్వరరావు, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉదయగిరి నియోజకవర్గంలో తాగునీటికి ప్రాధాన్యతనివ్వాలి

◆ఆర్‌డబ్ల్యూఎస్ శాఖాధికారులకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశం



నెల్లూరు, చైతన్యరథం: ఉదయగిరి నియోజకవర్గంలోని 143 పంచాయతీలలో తాగునీటి ఎద్దడి నివారణే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆర్ డబ్ల్యు ఎస్ శాఖ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సోమవారం నెల్లూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్ డబ్ల్యు ఎస్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జలసిరి ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకాల గురించి వివరాలు సేకరించారు. అనంతరం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ జలసిరి ద్వారా నియోజకవర్గంలో రైతులకు అత్యధిక బోర్లు వేసేలా ప్రణాళిక చేసుకోవాలన్నారు. ఎన్టీఆర్ సుజల స్రవంతి ద్వారా అవసరమైన పంచాయతీలలో మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఫ్లోరిన్ రహిత నియోజకవర్గంగా ఉదయగిరిని రూపుదిద్దేలా కృషి చేయాలని తెలిపారు. మూగజీవాల కోసం అవసరమైనచోట్ల బోర్లు వేసి చేతిపంపులు అమర్చాలన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో మంజూరై అసంతృప్తిగా మిగిలిపోయి ఉన్న ఎనిమిది మండలాల్లో ఉన్న మదర్ ప్లాంట్ల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. వాటిని వెంటనే ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఈ ఈ రాధయ్య వింజమూరు డిఈఈ బి భావనారాయణ, కలిగిరి ఏఈఈ ఎస్.కె మహెద్ అహ్మద్, జలదంకి ఏఈఈ ఏ సతీష్ బాబు, కొండాపురం ఏఈఈ ఎస్.కె జిలాని బాషా, దుత్తలూరు ఏఈఈ టి హరిత, వింజమూర్ ఏఈ కె వరప్రసాద్, వరికుంటపాడు ఏఈ ఆర్ హనీ నిశిచ, ఎస్ఆర్ పురం ఏ ఈ పి జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ స్కేట్ గేమ్స్‌లో కాంస్యం సాధించిన ఆర్యాణిని అభినందించిన ఎంపి శివనాథ్

విజయవాడ, చైతన్యరథం: ఇటీవల ఇటలీలో జరిగిన వరల్డ్ స్కేట్ గేమ్స్ ఇటలీ -2024 రోలర్ డెర్బీ విభాగంలో ఇండియా తరపున ఆడి కాంస్య పతకం సాధించిన చేబోయిన ఆర్యాణిని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అభినందించారు. ఆర్యాణి అభిరుచి తెలుసుకుని ఆ రంగంలో ప్రోత్సహించటమే కాకుండా , స్వయంగా కోచింగ్ ఇచ్చిన తండ్రి శివపరమేశ్వరరావు, తల్లి నాగస్వర్ణను ప్రత్యేకంగా అభినందించారు. విజయవాడ మధురానగర్‌కు చెందిన ఆర్యాణి వరల్డ్ స్కేట్ గేమ్స్ ఇటలీ -2024లో కాంస్య పతకం గెలుపొందిన విషయం తెలుసుకుని గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాయలం ఎన్టీఆర్ భవన్‌కు ఆహ్వానించారు. ఈ ఛాంపియన్‌షిప్‌లో ఆస్ట్రేలియా, అమెరికాతో జరిగిన మ్యాచ్‌లో ఉత్తమ ప్లేయర్ గా ఆర్యాణి అవార్డు పొందింది. అలాగే 2019 స్పెయిన్‌లో జరిగిన వరల్డ్ స్కేట్ గేమ్స్‌లో అత్యుత్తమ ప్రదర్శనతో సెమీస్‌కు చేరుకుంది. తనను అభినందించిన ఎంపి కేశినేని శివనాథ్‌కి చెబోయిన ఆర్యాణి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాప్ ఛైర్మన్ పొలినేని అంకం చౌదరి, ఫన్ టైమ్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ అట్లూరి సుమబిందు తదితరులు పాల్గొన్నారు.



# గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

◆కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి సూచన

◆అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



కురుపాం, చైతన్యరథం: గర్భిణీలు, బాలింతలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి సూచించారు. రక్తహీనత లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పార్వతీపురం మన్యం జిల్లా, గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో సోమవారం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, భద్రగిరి ఐసిడిఎస్ సిడిపిఓ సుశీల ఆధ్వర్యంలో 'సాక్షం అంగన్వాడీ' కేంద్రాన్ని ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అక్కడున్న సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ సాక్షం అంగనవాడీ కేంద్రం ముఖ్య ఉద్దేశం ఆరు సంవత్సరాల లోపు పిల్లలు, బాలింతలు, గర్భవతులు, కిషోర బాలికలకు సమగ్ర పోషణ, పరిరక్షణ దిశగా ఈ కేంద్రాలు ఉంటాయని అన్నారు. చిన్నపిల్లలు తల్లి దగ్గర కంటే అంగన్వాడి కేంద్రంలోనే ఎక్కువగా ఉంటారని వారికి జ్ఞాపకశక్తి మెరుగుపడేలా చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బొత్తాడ గౌరీ శంకర్రావు, ఎంపీడీవో సాల్మన్ రాజ్, వైస్ సర్పంచ్ కొత్తకోట కిషోర్, సూపర్వైజర్ శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి కిషోర్, యూనిట్ ఇన్చార్జ్ మహేశ్వర చిన్న, జడ్పీహెచ్ స్కూల్ చైర్మన్ సొంటెనా రాజేష్, ట్రైబల్ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ లోవరాజు, ఐసిడిఎస్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, గర్భిణీలు, బాలింతలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# భారీగా టీడీపీ సభ్యత్వ నమోదు చేయాలి

◆మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పిలుపు

మడకశిర, చైతన్యరథం: తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపట్టి విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మడకశిర తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి గుండుమల తిప్పేస్వామి పిలుపునిచ్చారు. 2024 ఎన్నికల్లో గెలిచిన ఉత్సాహంతో పెద్దఎత్తున సభ్యత్వ నమోదును నిర్వహించి జిల్లాలో మొదటి స్థానంలో ఉండేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. మడకశిర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు , కార్యదర్శులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, అన్ని మండలాల కన్వీనర్‌లు, కార్యదర్శులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



చైతన్యరథం

# పారిశుద్ధ్య కార్మికుల జీతాల పెంపునకు కృషి

**◆ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హామీ**

**◆పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గద్దె, ఎమ్మెల్సీ అశోక్‌బాబు**

విజయవాడ, చైతన్యరథం: వరదల సమయంలో పారిశుద్ధ్య కార్మికులు చేసిన సేవలు వెలకట్టలేనివని, పారిశుద్ధ్య కార్మికుల జీతాల పెంపు విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్ళి జీతాలు పెరిగేలా చేస్తానని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు.

తూర్పు నియోజకవర్గ పరిధిలోని 9వ డివిజన్‌లోని పాతూరు నాగభూషణం పార్కు దగ్గర పారిశుద్ధ్య కార్మికులకు ఎమ్మెల్సీ పి.అశోక్‌బాబు ఆధ్వర్యంలో చీరల పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌తో పాటు ఎమ్మెల్సీ అశోక్‌బాబు, కార్పొరేటర్ చెన్నుపాటి క్రాంతిశ్రీ పాల్గొన్నారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ నగరంలోని పారిశుద్ధ్య కార్మికులు వారి ఇళ్ళు వరదలో మునిగిపోయినా విధులకు హాజరై త్యాగాలు చేశారని అన్నారు. గతంలో వరదలు వచ్చి తగ్గిన తర్వాత అంటువ్యాధులు వ్యాపించేవని అన్నారు. కాని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముందుచూపుతో తీసుకున్న చర్యలు వల్ల వ్యాధులు రాకుండా కట్టడి చేశారని అన్నారు. పరిశుభ్రత పాటించడం, తాగునీరు త్వరగా అందేలా చేయడం, పారిశుద్ధ్య కార్మికులు చేసిన పనుల వల్ల వ్యాధులు రాలేదన్నారు. పారిశుద్ధ్య కార్మికులు చేసిన సేవలు మరువలేనివని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులు ప్రజలకు అండగా ఉంటే ఆ కార్మికులకు తాము అండగా ఉంటామని ఎమ్మెల్యే గద్దె అన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ అశోక్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం ఎమ్మెల్సీ అశోక్ బాబు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు నిత్యం చేసే విధులతో పాటు వరదలు వచ్చినప్పుడు మరిన్ని సేవలు చేయడం అభినందనీయమని అన్నారు. వివిధ జిల్లాల నుంచి కూడా కార్మికులు వచ్చి నగరంలో విధులు నిర్వహించారని చెప్పారు. వరదల సమయంలో పారిశుద్ధ్య కార్మికులు చేసిన సేవలు వెలకట్టలేమని, అందువల్ల వారికో చిరు కానుకగా చీరలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెన్నుపాటి క్రాంతిశ్రీ, చెన్నుపాటి గాంధీ, యలమంచిలి దేవేంద్ర, అన్నాబత్తుల బాబీ, అన్నాబత్తుల శ్రీదేవి, కడియాల దుర్గాభవానీ, మొటపర్తి వరలక్ష్మి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ గుర్రం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## చేదుర్తిపాడులో వరద బాధితులకు 'యాహూ' నిత్యావసరాల పంపిణీ

**◆కష్టకాలంలో అండగా నిలిచిన దాతలకు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల ధన్యవాదాలు**




గుడివాడ, చైతన్యరథం: చరిత్ర చూడని వరదల సమయంలో ప్రభుత్వం అందించిన సహాయం, దాతలు, స్వచ్ఛంద సంస్థలు చేసిన సేవలకు బాధిత ప్రజల తరపున గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ధన్యవాదాలు తెలిపారు. నందివాడ మండలం చేదుర్తిపాడులో వరద ప్రభావంతో తీవ్రంగా నష్టపోయిన ప్రజలకు యాహూ కంపెనీ ఉద్యోగులు అందించిన నిత్యావసరాలను ఉద్యోగులతో కలిసి ఎమ్మెల్యే రాము సోమవారం పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మీడియాతో మాట్లాడుతూ, చరిత్ర చూడని వరదలతో నందివాడ మండలంలో బుడమేరు పరీవాహక గ్రామాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వరద కష్ట కాలంలో బాధితులకు సహాయంగా సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేసిన కృషిలో అధికారులు, కూటమి నాయకులు, ఎంతో చైతన్యంతో భాగస్వాములు అయ్యారని వారందరికీ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే రాము అన్నారు.

మండలంలో వరద ప్రభావంతో నష్టపోయిన ప్రతి బాధితుడికి పరిహారం అందించేలా చర్యలు తీసుకుంటున్నానని హామీ ఇచ్చారు. త్వరలో బాధిత ప్రజలకు పరిహారం అందుతుందని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, టీడీపీ నాయకులు చేకూరు జగన్ మోహన్‌రావు, యాహూ కంపెనీ ఎంప్లాయిస్ దేవరపల్లి వినయ్, ప్రభుకాంత్ బెజ్జం, రామకృష్ణారెడ్డి చల్ల, యాహూ కంపెనీ వాలంటీర్లు, బాధిత గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



నగరం ఓఎన్‌జిసి ఆధ్వర్యంలో స్వచ్ఛ భరత్ హి సేవా 2024 కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జడ్పీ మాజీ చైర్మన్ నామన రాంబాబు, నగరం సర్పంచ్ జాలెం రమణకుమారి, కూటమి నాయకులు



## విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

**◆ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఉద్బోధ**

జగ్గయ్యపేట, చైతన్యరథం: విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ కూడా తప్పనిసరి అని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఉద్బోధించారు. పట్టణంలోని లిటిల్ ఏంజిల్స్ పబ్లిక్ స్కూలులో నిర్వహించిన మహా వందనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య హాజరై విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ , పిల్లలు దేశభక్తికి సంబంధించిన సృజనాత్మకతను బయటకు తీయడానికి మహా న్యూస్ వారు ఏర్పాటుచేసిన మహా వందనం కార్యక్రమం అభినందనీయమన్నారు. ప్రస్తుత సమాజంలో పిల్లలు మంచి నడవడికతో నడుస్తూ పాఠశాలలో చెప్పే విద్యతోపాటు మహానుభావుల గురించి తెలుసుకోవడం, జనరల్ నాలెడ్జ్ మీద పట్టు సాధించడం చాలా ముఖ్యమన్నారు. పిల్లలు చెడు విషయాలపై దృష్టి సాధించకుండా మంచి కెరీర్‌కు బాటలు వేసుకోవాలని, ప్రతిఒక్కరితో మంచిగా కలిసిమెలసి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు కంచేటి గీతారాణి, గొట్టే నాగరాజు, లిటిల్ ఏంజిల్స్ పబ్లిక్ స్కూల్ మేనేజ్మెంట్ మెంబర్ శ్రీరాం బద్రినారాయణ, ఇతర స్కూల్ ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

# వరద బాధితులకు చేయూత

**◆నిత్యావసరాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్**

మైలవరం, చైతన్యరథం: మైలవరం నియోజకవర్గంలో వరద బాధిత కుటుంబాలకు నిత్యావసర వస్తువుల పంపిణీ కొనసాగుతూనే ఉంది. తాజాగా రామ్‌కో ఇండ్రస్టీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సోమవారం వరద బాధితులకు చేయూతనందించారు. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పశ్చిమ ఇబ్రహీంపట్నానికి చెందిన సుమారు 700 మంది వరద బాధిత కుటుంబాలకు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల వచ్చిన వరదల వల్ల మైలవరం నియోజకవర్గంలో ఎంతో మంది నిరాశ్రయులయ్యారన్నారు. వారిని అన్నివిధాలా ఆదుకుంటున్నట్లు వెల్లడించారు. వరద బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహారం విడుదల చేసిందన్నారు. బాధిత కుటుంబాలకు రూ.25 వేలు చొప్పున చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులకు కూడా పంట నష్టం చెల్లిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే 99 శాతం మందికి నష్టపరిహారం చెల్లింపు ప్రక్రియ పూర్తి అయినట్లు పేర్కొన్నారు.



గత వైసీపీ ప్రభుత్వంలో అప్పట్లో వరదలు వస్తే బాధితులను ఏమాత్రం ఆదుకోలేదన్నారు. సీఎం చంద్రబాబు అర్ధరాత్రి సైతం ఇబ్రహీంపట్నం వచ్చి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి అందరినీ అప్రమత్తం చేశారని అన్నారు. వరద బాధితులను ఆదుకుంటున్న రామ్ కో ఇండ్రస్టీస్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. బాధితులను ఆదుకుంటున్న స్వచ్ఛంద సేవాసంస్థల ప్రతినిధులకు, దాతలకు ఎమ్మెల్యే ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్‌కు సంక కుటుంబం రూ.10 వేల విరాళం

జగ్గయ్యపేట, చైతన్యరథం: జగ్గయ్యపేట పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సంక వెంకట్రావు, సంక భాస్కరరావు తండ్రి దివంగత సంక జనార్దన్ రావు 95వ జయంతి సందర్భంగా సోమవారం అన్న క్యాంటీన్‌కు విరాళంగా 10 వేల రూపాయలను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, ప్రముఖ వ్యాపారవేత్త శ్రీరాం రామకృష్ణ చేతులమీదుగా అన్న క్యాంటీన్ నిర్వాహకులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే అన్న క్యాంటీన్‌లో భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ కట్ట వెంకట నరసింహారావు, పట్టణ తెలుగుదేశం పార్టీ సెక్రటరీ మైనేని రాధాకృష్ణ, సంక బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.



# క్రికెట్ హిస్టరీలో భారత్ ఆల్‌టైమ్ రికార్డు

- ఆసక్తికరంగా బంగ్లాతో రెండో టెస్ట్
- ఒకే రోజు 18 వికెట్ల పతనం
- దూకుడుగా ఆడి డిక్లేర్ చేసిన భారత్
- తొలి ఇన్నింగ్స్‌లో 52 పరుగుల ఆధిక్యం
- బంగ్లాదేశ్ రెండో ఇన్నింగ్స్‌లో 26/2
- నేడు మ్యాచ్‌కు చివరి రోజు




బంగ్లాదేశ్‌తో జరుగుతున్న కాన్పూర్ టెస్టును డ్రా ముగించకుండా ఫలితం కోసం శ్రమిస్తున్న భారత్.. క్రికెట్ చరిత్రలో కనీవిని ఎరుగుని రికార్డు సృష్టించింది. టెస్టు క్రికెట్ హిస్టరీలో మూడు ఓవర్లలోపే 50 పరుగుల స్కోరును అందుకున్న ఏకైక జట్టుగా టీమిండియా ఆల్‌టైమ్ రికార్డు నెలకొల్పింది. యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ విధ్వంసంతో ఈ రికార్డు సాధ్యమైంది. టీ20 తరహా బ్యాటింగ్‌తో నయా చరిత్ర నమోదైంది. అంతేగాక ఫాస్టెస్ 100 రన్స్ చేసిన జట్టుగా తన పేరిట ఉన్న రికార్డును టీమిండియా తిరగరాసింది.

రెండో టెస్టులో తొలి ఇన్నింగ్స్‌లో బంగ్లాదేశ్ 233 పరుగులకు ఆలౌటైంది. మోమినుల్ హక్ (107 నాటౌట్: 194 బంతుల్లో, 17 ఫోర్లు, 1 సిక్సర్) అజేయ శతకంతో సత్తాచాటాడు. కెప్టెన్ నజ్ముల్ హొస్సేన్ షాంటో (31: 57 బంతుల్లో, 6 ఫోర్లు) రెండో టాప్ స్కోరర్. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా (3/50) మూడు వికెట్లతో చెలరేగాడు. మహ్మద్ సిరాజ్, రవిచంద్రన్ అశ్విన్, ఆకాశ్ దీప్ చెరో రెండు వికెట్లు తీశారు. రవీంద్ర జడేజా ఒక్క వికెట్ పడగొట్టాడు.

వరుణుడు ప్రతాపంతో తొలి రోజు 35 ఓవర్లు మాత్రే ఆట, రెండో రోజు, మూడో రోజు ఒక్క బంతి కూడా పడకుండా రద్దు అవ్వడంతో.. ఓవర్‌నైట్ స్కోరు 107/3తో ఇవాళ ఆట ఆరంభించిన బంగ్లాదేశ్ మరో 126 పరుగులు చేసి చివరి ఏడు వికెట్లు కోల్పోయింది. మోమినుల్ హక్ (107 నాటౌట్: 194 బంతుల్లో, 17 ఫోర్లు, 1 సిక్సర్) అజేయ శతకంతో సత్తాచాటాడు. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా (3/50) మూడు వికెట్లతో చెలరేగాడు. మహ్మద్ సిరాజ్, రవిచంద్రన్ అశ్విన్, ఆకాశ్ దీప్ చెరో రెండు వికెట్లు తీశారు. అయితే కేవలం రెండో టెస్టులో నాలుగు సెషన్‌లే మిగిలి ఉండటంతో టీమిండియా దూకుడుగా ఇన్నింగ్స్ ఆరంభించింది.

హసన్ మహ్మద్ వేసిన తొలి ఓవర్‌లో జైస్వాల్ హ్యాట్రిక్ బౌండరీలతో 12 పరుగులు సాధించాడు. ఇక రెండో ఓవర్‌లో స్ట్రైకింగ్ అందుకున్న కెప్టెన్ రోహిత్ శర్మ ఖలీద్ అహ్మద్ వేసిన తొలి రెండు బంతుల్ని భారీ సిక్సర్లుగా మలిచాడు. దీంతో బౌలర్ భయపడి లెగ్ సైడ్ అవతలకు బంతిని విసిరి బై ఇవ్వడంతో జైస్వాల్ క్రీజులోకి వచ్చాడు. ఈ ఓవర్‌లో జైస్వాల్ కూడా ఓ బౌండరీ సాధించడంతో 17 పరుగులు వచ్చాయి. ఇక మూడో ఓవర్‌లో రోహిత్-జైస్వాల్ కలిసి 22 పరుగులు పిండుకున్నారు. దాంతో 3 ఓవర్లకు భారత్ 51/0 రికార్డు స్కోరు సాధించింది.

హసన్ మహ్మద్ వేసిన మూడో ఓవర్‌లో రోహిత్ ఓ సిక్సర్ సాధించగా, జైస్వాల్ ఓ సిక్సర్, రెండు బౌండరీలు బాదాడు. దాంతో టెస్టుల్లో బంతుల పరంగా అత్యంత వేగంగా 50 పరుగులు సాధించిన జట్టుగా భారత్ నయా చరిత్ర లిఖించింది. కాగా, దూకుడుగా ఆడే ప్రయత్నంలో మెహదీ హసన్ వేసిన నాలుగో ఓవర్‌లో రోహిత్ శర్మ (23: 11 బంతుల్లో, 1 ఫోర్, 3 సిక్సర్లు) ఔటయ్యాడు.

జైస్వాల్ దూకుడు కొనసాగించడంతో టీమిండియా 10.1 ఓవర్లలోపే 100 పరుగుల మార్క్‌ను తాకింది. టెస్టుల్లో బంతుల పరంగా ఓ జట్టు వేగంగా 100 పరుగులు చేయడం ఇదే. అంతకుముందు ఈ రికార్డు భారత్ పేరిటే ఉంది. 2023లో వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో 12.2 ఓవర్లలో టీమిండియా మూడంకెల స్కోరు సాధించింది.

భారత్ తొలి ఇన్నింగ్స్‌ను 285/9 స్కోరు వద్ద డిక్లేర్ చేసింది. టీమిండియా 34.4 ఓవర్లు మాత్రమే బ్యాటింగ్ చేసిబంగ్లాదేశ్ కంటే 52 పరుగుల ఆధిక్యం సంపాదించింది. యశస్వి జైస్వాల్ (72: 51 బంతుల్లో, 12 ఫోర్లు, 2 సిక్సర్లు), కేఎల్ రాహుల్ (68:43 బంతుల్లో, 7ఫోర్లు, 2 సిక్సర్లు) మెరుపు అర్ధశతకాలు సాధించారు. బంగ్లాదేశ్ బౌలర్లలో మెహది హసన్ మిరాజ్, షకిబ్ అల్ హసన్ చెరో నాలుగు వికెట్లు తీశారు.

సోమవారం ఆట ముగిసేసరికి బంగ్లాదేశ్ సెకండ్ ఇన్నింగ్స్‌లో రెండు వికెట్లకు 26 పరుగులు చేసింది. క్రీజులో మోమినుల్ హక్, షాద్మాన్ ఇస్లామ్ (7) ఉన్నారు. బంగ్లా ఇంకా 26 పరుగుల వెనుకంజలో ఉంది. మంగళవారం రోజంతా ఆట కొనసాగిన పక్షంలో బంగ్లాదేశ్‌ను వీలైనంత త్వరగా ఆలౌట్ చేస్తే భారత్ రెండో ఇన్నింగ్స్ ఆడి సంచలన విజయం సాధించే అవకాశం ఉంది.

## కోహ్లా.. క్షమించు..

### తప్పు నాదే: పంత్



కాన్పూర్ వేదికగా భారత్ వర్సెస్ బంగ్లాదేశ్ మధ్య జరుగుతున్న రెండో టెస్టులో ఊహించని సంఘటన చోటు చేసుకుంది. మైదానంలో ప్రేక్షకుల ముందు స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లికి వికెట్ కీపర్ రిషభ్ పంత్ బహిరంగంగా క్షమాపణలు చెప్పాడు. కోహ్లిని ఔట్ చేసే ప్రమాదంలోకి నెట్టిన పంత్ తన తప్పును తెలుసుకుని సారీ చెప్పాడు.

అయితే అదృష్టవశాత్తు విరాట్ కోహ్లి ఔట్ నుంచి తప్పించుకున్నాడు. బంగ్లాదేశ్ బౌలర్ ఖలీద్ అహ్మద్ అత్యంత సునాయాసమైన రనౌట్‌ను చేయలేకపోయాడు. అడుగు దూరంలో ఉన్న వికెట్లకు ఖలీద్ త్రో వేయలేకపోవడం గమనార్హం. మరోవైపు ఔట్ అని భావించి కోహ్లి క్రీజులోకి వెళ్లడానికి కూడా ప్రయత్నించలేదు. ఈ నాటకీయమైన సంఘటన సోమవారం ఆటలో చోటు చేసుకుంది.

అసలేం జరిగిందంటే..18వ ఓవర్‌లో ఖలీద్ అహ్మద్ వేసిన తొలి బంతిని కోహ్లి డ్రైవ్‌కు ప్రయత్నించాడు. అయితే అది ఇన్‌సైడ్ ఎడ్జ్ తీసుకుని కోహ్లి ప్యాడ్లకు తాకి ఆఫ్‌సైడ్ దిశగా నెమ్మదిగా వెళ్లింది. దాంతో కోహ్లి సింగిల్‌కు ప్రయత్నించాడు. నాన్ స్ట్రైకింగ్‌లో ఉన్న రిషభ్ పంత్ కూడా సై అంటూ సింగిల్‌కు ఓకే చెప్పాడు. ఇద్దరూ పిచ్ సగం దూరం వరకు వచ్చారు. కానీ రనౌటయ్యే ఛాన్స్ ఉందని పంత్ ఆగిపోయాడు.

మరోవైపు అది చూసి కోహ్లి అసహనంతో అక్కడే ఆగిపోయాడు. అప్పటికే బంతి దగ్గరికి బౌలర్ ఖలీద్ వచ్చాడు. వెనక్కి మళ్లీ ఖలీద్‌ను దాటి క్రీజుకు చేరడం కోహ్లి అసాధ్యమే. అంతేగాక ఖలీద్ వికెట్లకు చాలా దగ్గరగా ఉన్నాడు. దాంతో కోహ్లి ఇక తాను ఔట్ నుంచి తప్పించుకోవడం కష్టమని ప్రయత్నం కూడా చేయలేదు. అయితే ఒత్తిడికి గురైన ఖలీద్ అడుగు దూరంలో ఉన్న వికెట్లకు గురి పెట్టలేకపోయాడు. బంతి స్టంప్‌ను తాకకుండా మిస్ అయ్యింది.

అది సులువైన త్రో అవ్వడంతో వికెట్ కీపర్ లిటన్ దాస్ కూడా దాన్ని అందుకోవడానికి సిద్ధంగా లేడు.

దాంతో కోహ్లి బతికిపోయాడు. అయితే పంత్ వైపు ఆవేశంతో కోహ్లి చూశాడు. విరాట్ కన్నెర్ర చేయడంతో పంత్ దగ్గరకు వచ్చి క్షమాపణలు చెప్పాడు. తప్పు నాదే అంటూ కౌగిలించుకుని సారీ చెప్పాడు. ఆ తర్వాత కోహ్లి చిరునవ్వుతో రిప్లై ఇవ్వడంతో పంత్ ఊపిరిపీల్చుకున్నాడు.

## మరో అరుదైన రికార్డు సొంతచేసుకున్న కోహ్లీ



టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి తన ఖాతాలో మరో అరుదైన రికార్డు వేసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 27వేల పరుగులు వేగంగా పూర్తిచేసిన ఆటగాడిగా కోహ్లి చరిత్రకెక్కాడు. అంతకుముందు ఈ రికార్డు దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ పేరిట ఉండేది. కాన్పూర్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో సచిన్ రికార్డును విరాట్ బద్దలుకొట్టాడు.

కోహ్లి 594 ఇన్నింగ్స్‌ల్లో 27వేల పరుగులు సాధించగా, సచిన్ టెండూల్కర్ 623 ఇన్నింగ్స్‌లో ఈ మార్క్‌ను అందుకు న్నాడు. ఈ జాబితాలో తర్వాతి స్థానాల్లో వరుసగా శ్రీలంక ప్లేయర్ కుమార సంగక్కర(648 ఇన్నింగ్స్‌లు), ఆస్ట్రేలియా దిగ్గజ రికీ పాంటింగ్ (650 ఇన్నింగ్స్‌లు) ఉన్నారు. ఇక ఓవరాల్‌గా 27వేల మార్క్‌ను అందుకున్న నాలుగో ఆటగాడిగా కోహ్లి ఘనత సాధించాడు.

అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాళ్ల జాబితాలో విరాట్ కోహ్లి (27,012) కంటే ముందు సచిన్ (34,357), సంగక్కర (28,016)పాంటింగ్ (27,483) ఉన్నారు. కాగా, బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండో టెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో కోహ్లి తృటిలో అర్ధశతకాన్ని చేజార్చుకున్నాడు. 35 బంతుల్లో 47 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరాడు.

### టెస్ట్ క్రికెట్‌లో..

## సిక్సర్లతో ఇంగ్లాడ్ రికార్డును బద్దలుకొట్టిన టీమిండియా



*టెస్టు క్రికెట్‌లో టీమ్ ఇండియా మరో రికార్డు సాధించింది. ఒక క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన జట్టుగా ఘనత సాధించింది. 2022లో ఇంగ్లాండ్ 29 ఇన్నింగ్స్‌ల్లో 89 సిక్స్‌లు బాదింది. ఇప్పుడు ఆ రికార్డు భారత జట్టు బ్రేక్ చేసింది. టీమ్ ఇండియా కేవలం 14 ఇన్నింగ్స్‌ల్లో 90 సిక్స్‌లు నమోదు చేసింది. ప్రస్తుతం బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో భారత్ ఈ ఘనత అందుకుంది. ఈ మ్యాచ్లో టీమ్ ఇండియా ఆటగాళ్లు మరెన్ని సిక్సర్లు బాదే ఛాన్స్ ఉంది. దీంతో త్వరలోనే భారత జట్టు సునాయసంగా 100కు పైగా సిక్స్‌లు నమోదు చేయడం ఖాయం. బాజ్‌బాల్ ఆటతో టెస్టు క్రికెట్‌లో సంచలనం సృష్టిస్తున్న ఇంగ్లాండ్ ఈ ఏడాది టెస్టు క్రికెట్‌లో సిక్సర్లు బాదడంలో భారత్ కంటే చాలా వెనుకబడి ఉంది. ఇప్పటివరకు ఇంగ్లాండ్ 60 సిక్స్‌లతో ఈ జాబితాలో రెండో స్థానంలో ఉంది. న్యూజిలాండ్ (51) మూడో స్థానంలో నిలిచింది.*

# హడలెత్తిస్తున్న చిరుత!

◆రాజస్థాన్‌లో 11 రోజుల్లో ఏడుగురు బలి



జైపూర్: రాజస్థాన్‌లో ఓ చిరుత ప్రజలను హడలెత్తిస్తోంది. వారికి కంటీ మీద కునుకు లేకుండా చేస్తోంది. తాజాగా ఉదయ్పుర ప్రాంతంలోని ఓ గ్రామంలో ఆలయ పూజారిని బలిగొంది. చిరుత అతడిపై దాడి చేసి, అటవీ ప్రాంతంలోకి ఈడ్చుకెళ్లిందని స్థానికులు చెప్పారు. సోమవారం ఉదయం అటవీ ప్రాంతంలో పూజారి మృతదేహాన్ని గుర్తించారు. ఇలా గత 11 రోజుల్లో చిరుత దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య ఏడుకు చేరింది. గోగుండా ప్రాంతంలో విష్ణుగిరి అనే 65 ఏళ్ల పూజారి ఆలయ సమీపంలో నిద్రిస్తుండగా చిరుత ఒక్కసారిగా దాడి చేసి సమీప అటవీ ప్రాంతంలోకి ఈడ్చుకెళ్లింది. అతడి మృతదేహాన్ని ఆలయానికి 150 మీటర్ల దూరంలో గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.

ఈ ప్రాంతంలో చిరుత దాడులు ఎక్కువవుతుండటంతో ప్రజలు భయంతో వణికిపోతున్నారు. చిరుత దాడుల్లో మృతుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. చిరుతను బంధించేందుకు పోలీసులు, అటవీశాఖ అధికారులు పలుచోట్ల బోనులు ఏర్పాటు చేసినా ప్రయోజనం కన్పించడం లేదు. గత కొన్ని రోజులుగా పలు చిరుతలు చిక్కాయని అధికారులు చెబుతున్నారు. మరోవైపు వాటి దాడులు మాత్రం ఆగడం లేదని పేర్కొంటున్నారు.

### ఇళ్ల నుంచి బయటకు రావొద్దని హెచ్చరిక

చిరుత దాడులు క్రమంగా పెరుగుతుండటంతో స్థానికులు ఇళ్ల నుంచి బయటకు రావడానికి జంకుతున్నారు. ఆ ప్రాంతంలో పాఠశాలలు మూతపడ్డాయి. సాయంత్రం దాటిన తర్వాత ప్రజలు బయటకు రావొద్దని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. బయటకు వస్తే ఒంటరిగా రావొద్దని.. గుంపులుగా రావాలని సూచించారు. ఆ సమయంలో కర్రలు లేదా ఇతర ఆయుధాలను తమ వెంట తీసుకెళ్లాలని గ్రామస్థులకు అధికారులు సూచించారు.

### ఒక చిరుతేనా..?

ఈ దాడులన్నింటినీ ఒకే చిరుత చేస్తున్నట్లు ఓ అధికారి అనుమానం వ్యక్తం చేశారు. అన్ని ఘటనల్లో జంతువు కదలికలు ఒకే రకంగా ఉన్నాయని, దాడి స్వభావం కూడా ఒకే విధంగా ఉన్నట్లు వివరించారు. అయితే దీనిపై స్పష్టత రావాల్సి ఉందన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి దాని కదలికలను గమనిస్తున్నట్లు చెప్పారు.



## తమిళనాడులో పలు పాఠశాలలకు బాంబు బెదిరింపులు

మధురై: దేశంలో ఇటీవల కాలంలో పాఠశాలలు, విమానాశ్రయాలు, హోటళ్లు, పలు కార్యాలయాలకు వరుస బాంబు బెదిరింపు సంఘటనలు కలకలం రేపుతున్న విషయం తెలిసిందే. తాజాగా తమిళనాడులోని పలు విద్యాసంస్థలకు ఇలాంటి బెదిరింపులే వచ్చాయి.

మధురైలోని కేంద్రీయ విద్యాలయ, జీవన స్కూల్, వేలఅమ్మాల్ విద్యాలయాలకు సోమవారం బాంబు బెదిరింపులు వచ్చాయి. ఆయా విద్యాసంస్థలకు గుర్తు తెలియని వ్యక్తులు ఈ-మెయిల్ ద్వారా బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో అప్రమత్తమైన విద్యాసంస్థల యాజమాన్యాలు వెంటనే పోలీసులకు సమాచారం అందించాయి. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సాయంతో ఆయా పాఠశాలల్లో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ మెయిల్ ఆధారంగా బెదిరింపులకు పాల్పడిన వారిని పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. బాంబు బెదిరింపుల వార్తతో పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు భయాందోళనకు గురయ్యారు.

## వివాదానికి తెరదించండి

◆సాగదీస్తే న్యాయవాదులకే మేలు

◆పరస్పర సమ్మతితో విడాకులకు అంగీకరించండి

◆సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్

న్యూఢిల్లీ: వైవాహిక బంధంలో వివాదాలకు సంబంధించిన ఓ కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీ.వై. చంద్రచూడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యవహారంలో సుదీర్ఘ న్యాయపోరాటం వల్ల అది న్యాయవాదులకే ప్రయోజనంగా మారుతుందని అన్నారు. అందువల్ల పరస్పర సమ్మతితో విడాకులకు అంగీకరించాలని ఆ దంపతులకు సూచించారు.



తమ జంట మధ్య వివాదానికి సంబంధించిన కేసును మరో కోర్టుకు బదిలీ చేయాలంటూ ఓ మహిళ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈసందర్భంగా సదరు మహిళ విద్యార్హతలను చీఫ్ జస్టిస్ అడిగారు. తాను ఎంటెక్ పూర్తిచేసి, అమెరికా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందినట్లు ఆమె సమాధానమిచ్చారు. అయితే, ప్రస్తుతానికి తానేమీ ఉద్యోగం చేయట్లేదని పేర్కొన్నారు.

దీనికి సీజేఐ జస్టిస్ డి.వై చంద్రచూడ్ స్పందిస్తూ.. "మీరు విద్యావంతులు. ముందు మంచి ఉద్యోగం సంపాదించండి. ఈ కేసులో మీరు 10 ఏళ్లయినా న్యాయపోరాటం చేయగలరేమో..! కానీ దానివల్ల కేవలం న్యాయవాదులకే ప్రయోజనం కలుగుతుంది. మీరెందుకు పరస్పర సమ్మతితో విడాకులు తీసుకునేందుకు అంగీకరించకూడదు? మీరు అందుకు అంగీకరిస్తే కేసును మూసేస్తాం. మీరు వైవాహిక బంధాన్ని తిరిగి కొనసాగించే పరిస్థితుల్లో లేరని స్పష్టమవుతోంది. మీరు నిరక్షరాస్యులైతే కేసు వేరేగా ఉండొచ్చు. కానీ మీరు చదువుకున్నవారు.. ఉద్యోగం సంపాదించగలరు" అని ఆ మహిళకు సూచించారు.

## అత్యాచారం కేసులో నటుడు సిద్ధిఖీకి ఊరట

◆ముందస్తు బెయిల్ మంజూరు

న్యూఢిల్లీ: నటిపై అత్యాచారం కేసులో మలయాళ నటుడు సిద్ధిఖీకి ఊరట లభించింది. ఈ కేసులో ఆయనకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. కేరళ హైకోర్టు ఆదేశాలను సవాల్ చేస్తూ.. సిద్ధిఖీ ముందస్తు బెయిల్ కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. నటుడు దాఖలు చేసిన పిటిషన్‌పై న్యాయమూర్తులు బేల ఎం త్రివేది, సతీష్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. ఈ మేరకు నటుడికి అరెస్ట్ నుండి రక్షణ కల్పిస్తూ షరతులతో కూడిన ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. విచారణ కోసం పోలీసుల ముందు హాజరుకావాలని, విచారణకు సహకరించాలని సూచించింది. ఈ మేరకు కేరళ ప్రభుత్వానికి, నటికి నోటీసులు జారీ చేసింది.

మలయాళ సినీ ఇండస్ట్రీలో ప్రస్తుతం మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. మలయాళ చిత్ర పరిశ్రమలోని మహిళలపై జరుగుతోన్న వేధింపులపై కేరళ



ప్రభుత్వం జస్టిస్ హేమ కమిటీని ఏర్పాటు చేయగా.. ఈ కమిటీ సిద్ధం చేసిన నివేదిక ఆ పరిశ్రమను కుదిపేస్తోంది. ఈ నివేదిక నేపథ్యంలో నటి రేవతి సంపత్.. నటుడు సిద్ధిఖీపై అత్యాచారం ఆరోపణలు చేసింది. ఓ సినిమాలో అవకాశం కోసం తన కోరిక తీర్చాలని బలవంతం చేసినట్లు బాధితురాలు ఆరోపించింది. ఆయన డిమాండ్లను తిరస్కరించడంతో 2016లో తిరువనంతపురంలో ఓ హోటల్‌లో తనపై లైంగిక దాడికి పాల్పడ్డాడని ఆరోపించింది. ఈ ఆరోపణలు మాలీవుడ్ ఇండస్ట్రీలో పెద్ద దుమారాన్ని రేపుతున్నాయి. రేవతి ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఈ కేసుల నేపథ్యంలో ముందస్తు బెయిల్ కోసం సిద్ధిఖీ కేరళ హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం నటుడి పిటిషన్‌ను కొట్టివేసింది. ఆరోపణల తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న కోర్టు.. సరైన దర్యాప్తు జరిగేందుకు కస్టడీలోకి తీసుకొని విచారించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ సీఎస్ డయాస్ బెయిల్‌కు తగిన కేసు కాదన్నారు. పొటెన్సీ టెస్ట్ జరగలేదని.. సాక్షులను బెదిరించి సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశం ఉందని పేర్కొంది.

కోర్టు తీర్పుతో సిద్ధిఖీని అరెస్ట్ చేసేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. ఈ మేరకు ఆయనపై అరెస్ట్ వారెంట్ జారీ చేసి లుక్‌అవుట్ నోటీసులు ఇష్యూ చేశారు. ఈ క్రమంలో సిద్ధిఖీ బెయిల్ కోసం దేశ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ క్రమంలోనే ఆయనకు బెయిల్ లభించింది.

## ఇకపై ఆవు.. 'రాజ్యమాత'!

◆మహారాష్ట్ర ప్రభుత్వం ప్రకటన

ముంబై: మహారాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. ఆవును 'రాజ్యమాత'గా ప్రకటించింది. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. వేద కాలం నుంచి దేశీయ గోవుల ప్రాముఖ్యత, వాటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. భారతీయ సమాజంలో ఆధ్యాత్మిక, శాస్త్రీయ, చారిత్రికంగా ఆవు ప్రాముఖ్యతను ఇది తెలియజేస్తుందన్నారు. మానవ పోషణలో దేశవాళీ ఆవు పాల ప్రాముఖ్యత, ఆయుర్వేద, పంచగవ్య చికిత్సలు, సేంద్రియ వ్యవసాయంలో ఆవు ఎరువు ఉపయోగం వంటి అనేక అంశాలను పరిగణనలోకి తీసుకుని ఆవును 'రాజ్యమాత'గా ప్రకటించినట్లు పేర్కొన్నారు. మహారాష్ట్ర వ్యవసాయ, పాడిపరిశ్రమ అభివృద్ధి, పశుసంవర్ధక, మత్స్యశాఖ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.

## కర్ణాటక సీఎం సిద్ధరామయ్యపై మనీలాండరింగ్ కేసు

బెంగళూరు: కర్ణాటక సీఎం సిద్ధరామయ్యపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సోమవారం చర్యలు చేపట్టింది. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముడా) భూకుంభకోణం ఆరోపణలపై మనీలాండరింగ్ కేసు నమోదు చేసింది. సీఎం సిద్ధరామయ్య, ఆయన భార్య పార్వతి, బావమరిది మల్లికార్జున స్వామి, ఆయనకు భూమి అమ్మిన దేవరాజుపై సెప్టెంబర్ 27న మైసూరు లోకాయుక్త నమోదు చేసిన కేసును ఈడీ పరిగణనలోకి తీసుకున్నది. ఈనేపథ్యంలో వారిపై ఈడీ కేసు నమోదుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ కేసు సమాచార నివేదిక (ఈసీఐఆర్)ను దాఖలు చేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ)లోని సెక్షన్లను ఈసీఐఆర్‌లో పేర్కొంది. ఈ నేపథ్యంలో నిందితులకు ఈడీ సమన్లు జారీ చేసి ప్రశ్నించడంతోపాటు వారి ఆస్తులను అటాచ్ చేసే అవకాశం ఉంది. ఇదిలావుండగా సీఎం సిద్ధరామయ్య భార్య పార్వతికి ఆమె సోదరుడు బహుమతిగా ఇచ్చిన భూమిని ముడా సంస్థ స్వాధీనం చేసుకున్నది. ఆ భూమికి బదులుగా కోట్ల విలువైన 14 ప్లాట్లను ఆమెకు కేటాయించింది. ఇందులో భారీగా అవినీతి, అక్రమాలు జరిగినట్లు కర్ణాటకలోని ప్రతిపక్షమైన బీజేపీ ఆరోపించింది. దీంతో సీఎం సిద్ధరామయ్యపై విచారణ జరిపేందుకు గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ అనుమతి ఇచ్చారు. మరోవైపు గవర్నర్ నిర్ణయాన్ని కర్ణాటక హైకోర్టు సమర్థించింది. అనంతరం లోకాయుక్త పోలీసుల విచారణకు బెంగళూరులోని ప్రత్యేక కోర్టు కూడా గత వారం ఆదేశించింది. ఈ నేపథ్యంలో సీఎం సిద్ధరామయ్య, ఆయన భార్య, బావమరిది, భూమిని అమ్మిన వ్యక్తిపై లోకాయుక్త పోలీసులు కేసు నమోదు చేశారు.



### కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఊరట

బెంగళూరు: ఎన్నికల బాండ్ల కొనుగోలు చేయాలంటూ బెదిరింపుల కేసులో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌తో పాటు పలువురు బీజేపీ అగ్రనేతలకు సోమవారం కర్ణాటక హైకోర్టు భారీ ఊరట నిచ్చింది. ఈ కేసు విచారణను నిలిపివేస్తూ.. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికల బాండ్ల కొనుగోలు చేసేందుకు బెదిరింపులకు పాల్పడ్డారనే ఆరోపణల నేపథ్యంలో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, పలువురు బీజేపీ అగ్రనేతలతోపాటు ఈడీ ఉన్నతాధికారులపై బెంగళూరులోని తిలక్ నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయాలని ప్రత్యేక కోర్టు ఇటీవల ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తిలక్ నగర్ పీఎస్‌లో వీరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. దాంతో ఈ పిటిషన్‌పై సెప్టెంబర్ 27వ తేదీన ప్రత్యేక కోర్టు విచారణ చేపట్టింది. ఆ క్రమంలో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌తోపాటు ఇతరులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోర్టు ఆదేశించింది. అనంతరం ఈ కేసు విచారణను అక్టోబర్ 10వ తేదీకి కోర్టు వాయిదా వేసింది.

